ప్రజాశక్తి ప్రకాశం

ఆదివారం
జనవరి-7
2018
16 పేజీలు






విశాలమైన ప్రజా ఉద్యమంతో

జిల్లా అభివృద్ధి సాధించగలం

- 22 సమస్యలపై మహాసభలలో చర్చిస్తాం
- ప్రజలు కోసం పోరాడే శక్తులను ప్రజలు బలపరచాలి
- ప్రజాశక్తితో సిపిఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు

జిల్లాలో విశాలమైన ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా ఈ జిల్లా అభివృద్ధిని సాధించగలమని సిపిఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈనెల 8,9,10 తేదీలలో కనిగిరిలో ఆ పార్టీ జిల్లా 12వ మహాసభలు జరగనున్న నేపథ్యంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మహాసభలలో ప్రజల సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ప్రజల కోసం పోరాడే శక్తులను ప్రజలు బలపరచాలని పిలుపిచ్చారు. పలు అంశాలపై ఆయన చెప్పిన విషయాలిలా ఉన్నాయి.

- ప్రజాశక్తి,ఒంగోలుటౌన్



ప్రస్తుతం జిల్లా రాజకీయ పరిస్థితులు ఏమిటి?

టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్య విరుద్ధంగా పరిపాలన జరుగుతోంది. జన్మభూమి కమిటీలు వేశారు. పథకాలు అమలులో ఆ కమిటీల జోక్యం పెరిగింది. జిల్లా అధికారుల స్వతంత్రను దెబ్బతీశారు. రాజకీయాలకు అతీతంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా జరగాల్సిన పాలనను రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా సాగిస్తున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ఇన్‌ఛార్జి పర్సన్‌తో పరిపాలన చేస్తున్నారు. గతంలో ఇలాంటి పాలన ఎపుడు జరగలేదు. ఇంత చేస్తున్నా టిడిపిలోకి నలుగురు వైసిపి ఎమ్మెల్యేలు వెళ్ళారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరగడం లేదు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించలేదు. ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదు. సాగర్ నీటిలో వాటాను ప్రజాప్రతినిధులు తీసుకురాలేకపోయారు. అసలు అభివృద్ధికి

▶ 10లో

'ఘాటు'కం!

- మార్కాపురం డివిజన్ పరిధిలో రూ.240 కోట్లు నష్టం
- మిర్చి పంటను నరికి, కాల్చివేస్తున్న రైతులు
- కోత, కూలి ఖర్చులకు రావని పంట తొలగింపు
- పెట్టుబడులు తీరక అప్పులపాలైన మిర్చి రైతులు
- ఫసల్ బీమా అమలు చేయాలని కోరుతున్న వైనం

తీవ్ర కరువు కాటకాలతో అలమటిస్తున్న పశ్చిమ ప్రాంత రైతులకు మరో దెబ్బ తగిలింది. మిర్చి పంటకు వైరస్ సోకడంతో రైతులు విలవిల్లాడుతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నాటుకున్న మిరప పంటను అర్థాంతరంగా పొలాల్లోనే దున్నేసుకుంటున్నారు. సాగు చేసిన మిర్చి పంటలకు వైరస్ సోకడంతో దాన్ని పీకేసి తగులబెడుతున్నారు. మార్కాపురం డివిజన్ పరిధిలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. రూ.240 కోట్ల మేరకు పెట్టుబడుల రూపంలో నష్టపోయారు. ఫసల్ బీమా అమలు చేయాలని రైతులు ఘోషిస్తున్నారు.

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రెండేళ్లుగా రైతులు ప్రకృతి వైపరిత్యాలకు గురయ్యారు. ఈ ఏడాది ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కురిసిన వర్షాలకు రైతులు ఆనందంగా పంటలు విత్తుకున్నారు. మిరపకు మంచి ధర లభిస్తుందన్న ఉద్దేశంతో పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్‌లో 31,250 ఎకరాల మేరకు మిరప నాటుకున్నారు. పంట ఏపుగా పెరిగింది. ఆ తర్వాత ఒక్క వర్షం కూడా కురవలేదు. దీనికి తోడుగా పంట పూత, పిందె దశలో ఉన్నప్పుడు వైరస్ సోకింది. దీని వల్ల పంటకు ఆకుముడత తెగులు ఉధృతమైంది. ఈ తెగులు బారి నుంచి పంటను రక్షించుకోవటానికి రైతులు పిచికారీ మందులకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మిరప తోటలో ఉన్న పంటను కోయటానికి కూలీల ఖర్చు ఎక్కువవుతుంది. ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు అప్పులు తీర్చటానికి ఇబ్బందులు పడుతున్న రైతులు పంటను పొలాల్లోనే వదిలేయాల్సి వచ్చింది.

▶ 10లో


తెగులు సోకిన మిర్చి మొక్కలు కాల్చేస్తున్న రైతులు

రూ. 240 కోట్లు నష్టం..

మార్కాపురం డివిజన్‌లో వేసిన పంటను అనేక ప్రాంతాల్లో పెరికి వేస్తున్నారు. అక్కడక్కడా ఈ పంటకు నిప్పు పెట్టి తగలబెడుతున్నారు. ఫలితంగా డివిజన్ రైతులకు రూ.240 కోట్లు మేరకు నష్టం వాటిల్లింది. మండలంలోని మురారిపల్లికి చెందిన ఆవుల వెంకట రామిరెడ్డి రెండెకరాల్లో వేసిన మిర్చిని దున్నేశాడు. పిల్లల చదువులకు డబ్బులు లేక అల్లాడిపోతున్నాడు. ఇప్పటికే రూ. 2 లక్షలు అప్పు చేశాడు. కొత్త అప్పులు పుట్టే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం స్పందించి ఫసల్ బీమా పథకం వర్తింపజేయాలని ఆయన కోరుతున్నాడు. ఇదే గ్రామానికి చెందిన బాశ్యం వేమారెడ్డి రెండు ఎకరాల్లో మిర్చి వేశాడు. రూ.1.60 లక్షలు ఖర్చు చేశాడు. పంటను చూస్తే ఖర్చులో సగమైనా వచ్చేలా లేదు. మొత్తంగా వైరస్ తెగులు మిర్చి రైతులను ముంచేసింది.

జూన్-జులై నాటికి వెలుగొండ నీళ్లు

మంత్రి శిద్దా రాఘవరావు ▶ 16లో

కళాశాల బస్సు బోల్తా

నలుగురికి తీవ్ర గాయాలు

ఆ సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు

▶ 6లో


బోల్తాపడ్డ బస్సు

కారంచేడు మృతవీరులకు నివాళి

ప్రజాశక్తి-చీరాల

స్థానిక విజయనగర్‌కాలనీ సందర్శనార్థం వచ్చిన మాజీ ఎంపి చింతా మోహన్ కాలనీలో కారంచేడు మృతవీరులైన రుధిరక్షేత్రం వద్దకు వెళ్లి మృతవీరులకు శనివారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి ఘోరమైన ఘటన ఈ కారంచేడు ఘటన అని అన్నారు. యావత్తు భారతదేశాన్ని ఉద్యమాల వైపు నడిపించిన ఘటన కారంచేడు ఘటన అని అటువంటి వీరులను స్మరించుకోవటం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు ప్రభుత్వాన్ని కాపులు, రెడ్డిలు మాత్రమే పరిపాలిస్తున్నారని మిగిలిన వర్గాలు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోలేకపోతున్నాయన్నారు. అందుకే రానున్న రోజుల్లో దళిత, గిరిజన, బిసి, మైనార్టీలు అందరు ఏకమై ఒకే తాటి మీద, ఒకే మాట మీద నడవాలని సూచించారు. కార్యక్రమంలో కారంచేడు బాధితుల పోరాట సంఘం నాయకులు దుడ్డు భాస్కరరావు, భగత్‌సింగ్, తేళ్ల జడ్సన్, చిరంజీవి, వందనం, గోసాల ఆశీర్వాదం, కోటి జేమ్స్, తేళ్ల మోషే, తేళ్ల యాకోబు, రవికుమార్, మద్దు ప్రకాష్, పొదిలి ఐస్వామి, పులిపాటి బాబూరావు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దళిత ప్రజాసంఘాల నాయకులు



పాడుతున్న ప్రజానాట్య మండలి గాయకుడు రమేష్

మాతృభాషను బతికించుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత

ప్రజాశక్తి-పర్చూరు

మాతృభాషను బతికించుకోవడం ప్రతివిద్యార్థి బాధ్యతగా భావించాలని ప్రజా నాత్యమండలి గాయకుడు రమేష్ తెలిపారు. ప్రపంచం గర్వించే సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలని కోరారు. స్థానిక భవనం అంజిరెడ్డి తులాబందుల రంగసాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. రమేష్ మాట్లాడుతూ ఇంగ్లీషు భాషను నేర్చుకుంటూనే తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టుల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి రత్నకుమారి, విద్యాభివృద్ధి సంఘం ప్రతినిధులు కొల్లా నరేంద్రకుమార్, రహమ్మద్‌భాషా, కృష్ణంశెట్టి రమేష్‌బాబు, పి ఉదయభాస్కరరావు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు పి చంద్రశేఖరరావు, పి వెంకటేశ్వర్లు, బి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు

నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-ఒంగోలు ఎడ్యుకేషన్

అల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష 7వతేదీన ఉదయం 10నుంచి ఒంటి గంట వరకు 6,9తరగతుల విద్యార్థులకు స్థానిక సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాలలో జరుగునని డిఇఒ విఎస్ సుబ్బారావు, జిల్లా పరీక్షల సహాయ కమీషనర్ నాగప్ప ఓ ప్రకటలో తెలిపారు. 288మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. గంట ముందుగా విద్యార్థులు కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. సెల్ ఫోన్లను కేంద్రంలోనికి అనుమతించమన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు పొందవచ్చునని, వివరాలకు చీఫ్ సూపరింటెండెంట్‌ను సంప్రదించాలన్నారు.

మద్యం షాపు వద్దని అందోళన

మార్టూరు రూరల్ : తమ నివాసల వద్ద మద్యం షాపు పెట్టరాదని శనివారం రాత్రి 8గంటల సమయంలో మహిళలు అందోళనకు దిగారు. స్థానిక నాగరాజుపల్లి రోడ్డులోని మద్దిలక్ష్మయ్య టోబోకో కంపెనీ ఎదురుగా చిలకలూరిపేటకు చెందిన నిర్వహకులకు మద్యం షాపుకు లైసెన్స్ మంజూరయింది. ఈనేపథ్యం ఆదివారం షాపు ప్రారంభించడానికి శనివారం రాత్రి నిర్వాహకులు మద్యం బాటిళ్లను లారీ నుంచి దించుతుండగా గమనించిన స్థానిక మహిళలు ఈ షాపు ఇళ్లవద్ద వద్దంటు ఆందోళనకు దిగారు. గంటన్నరపాటు మహిళలకు నిర్వాహకుల మధ్య వాదన జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి కొంచెం దూరంలో వాహనం అపుకొని పరిస్థితి గమనించడం పలు విమర్శలకు దారితీసింది. ఈస్థలంలో షాపు పెట్టరాదని జెసి నాగలక్ష్మికి మూడు సార్లు, పర్చూరుశాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఒక్కసారి పత్రం ఇచ్చామని మహిళలు తెలిపారు. షాపు పెట్టకుండా ఏలూరి చూస్తానని హామి ఇచ్చారని అన్నారు. అయినప్పటికి షాపుపెట్టకుండా ఆపకుండా ఉండడం గమనార్హం అన్నారు.

ప్రమాదాలపై అవగాహన ప్రదర్శన

ఒంగోలుటౌన్ : రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా గౌతమి ఇ టెక్నో స్కూలు విద్యార్థులు శనివారం గోపాల్ నగర్‌లో ప్రదర్శన నిర్వహించారు. ట్రాపిక్ రూల్స్‌ను వాహనదారులు పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ పి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ స్కూల్ వయస్సులో ఉండే పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని కోరారు. ప్రమాదం జరిగిన తరువాత కంటే ముందు జాగ్రత వహించడం మంచిదన్నారు.

దొంగిలించాడు.. దొరికిపోయాడు!

మార్టూరు రూరల్ : అమరావతి నుంచి తిరుపతి వెళ్తున్న ఆర్టీసి బస్సులో గాయత్రి ప్రత్యూష పర్సు నుంచి రూ.20వేల నగదు దొంగలించిన విషయం మార్టూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్దానిక జొన్నతాళి సెంటర్‌లో శుక్రవారం రాత్రి అమరావతి నుండి తిరుపతి వెళ్తున్న ఆర్టీసి బస్సు నుండి ఓ ప్రయాణీకుడు తనకు ఆరోగ్యం బాగోలేదని బస్సు ఆపి హడావుడిగా దిగి వెళ్లిపోయాడు. అతని సమీపంలో కూర్చొని ప్రయాణిస్తున్న ప్రత్యూష అనే మహిళ అనుమానంతో తన పర్సు చూసుకోగా అందులో ఉన్న 20వేలు నగదు దొంగిలించబడినట్లు గుర్తించి తోటి ప్రయాణీకులను అప్రమత్తం చేసింది. దిగిపోయిన ప్రయాణీకుడు ఎంతకు కన్పించకపోవడంతో మార్టూరులో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి అదేబస్సులో ప్రత్యూష వెళ్లిపోయింది. రాత్రి సమయంలో జొన్నతాళి సెంటర్‌లో గస్తీ తిరుగుతున్న ఓ కానిస్టేబుల్ రోడ్డుపై అనుమానంగా సంచరిస్తున్న వ్యక్తిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా అతని వద్ద 20వేలు నగదు దొరికినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు ఫోన్ ద్వారా గాయత్రి ప్రత్యూషను సంప్రదించగా అమె చెప్పిన వివరాలు నిందితుడికి సరిపోవడంతో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ

చీరాల : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు స్కిల్‌డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి సోషల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన 52 మంది విద్యార్థినులకు సీమెన్స్ ట్రైనింగ్ కార్యక్రమం కింద ఎపి స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది రోజులు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ప్రిన్సిపల్ పి రవికుమార్ తెలిపారు.

మాలలపై కుల అహంకారుల దాడులపై ఖండన

- చీరాల నియోజకవర్గ కన్వీనర్ శీలం డేవిడ్

చీరాల :గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడు గ్రామంలోని మాలలపై కుల అహంకారుల దాడిని ఎపి మాలమహానాడు ఖండిస్తుందని ఎపి మాలమహానాడు చీరాల నియోజకవర్గ కన్వీనర్ శీలం డేవిడ్ తెలిపారు. మాలల అభివృద్ధిని చూసి ఓర్వలేక మనువాదులు దాడి చేయడం హేయమైన చర్య అన్నార. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొన్నారు. అలాగే గాయపడిన వారికి, మాలపల్లెకు తగిన రక్షణ కల్పించాలని వారు కోరారు. అంబేద్కర్ వాదులైన మాలలపై కక్ష గట్టిన మనువాదులు, గరగపర్రు, దేవరపల్లి, నక్కలదిన్నె వంటి గ్రామాల్లోని మాలలపై దాడి చేయడం ఇకపై సాగదని ఎపి మాలమహానాడు హెచ్చరించింది. దాడి చేయబడిన మాలలపై కేసులు నమోదు చేయడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. నింధితులను వెంటనే అరెస్టు చేసి మాలలపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

ఉన్నత విద్య ప్రమాణాలే కథా ఫౌండేషన్ ధ్యేయం

ప్రజాశక్తి-చీరాల రూరల్

విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ఉన్నత ప్రమాణాలు అందేలా చేయడమే కథా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యమని కథా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు సమ్మెట శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక నోబుల్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు ఉమ్మడి కుటుంబం, మానవతా విలువలు అనే అంశంపై శనివారం వ్యాసరచన పోటీని నిర్వహించారు. నోబుల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు ముఖ్య అతిధిగా ప్రముఖ కవి, కథారచయత పి శ్రీనివాసగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కథా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి వ్యాసరచన పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహన

ఒంగోలు ఎడ్యుకేషన్ : స్థానిక బ్రిలియంట్ సంస్థలో శనివారం చార్టడ్ అకౌంటెంట్ సిఎ రాహుల్ చేత ఉచిత అవగాహనా సదస్సును నిర్వహించారు. ఫైనాన్స్ అకౌంట్స్, టాక్సేషన్, నూతన జిఎస్‌టిపై అవగాహన కల్పించారు .సంస్థలోని విద్యార్థులకు వ్యాపార సంస్థల అకౌంటెంట్లకు శిక్షణ నిర్వహించినట్లు సంస్థ చైర్మన్ షేక్‌న్యామతుల్లాబాషా తెలిపారు.

సిపిఎస్ ఉద్యోగుల ఆందోళనకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

ఈనెల 9న సిపిఎస్ ఉద్యోగులు చేపట్టే ఆందోళనకు సిఐటియు మద్దతు ఇస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ మజుందర్, చీకటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2004 నుండి సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రభుత్వాలు పెన్షన్ స్కీమ్‌ను ఎత్తివేశాయన్నారు. ఈ స్థానంలో వచ్చిన సిపిఎస్‌తో కనీసపెన్షన్‌కు గ్యారింటిలేదన్నారు. పెన్షన్‌లేని పథకంగా దీన్ని పిలుస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో సిపిఎస్ ఉద్యోగులు సగం చేరుకున్నారన్నారు. సిపిఎస్ రద్దుచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్‌సాధన సమితి ఆధ్వర్యంలో 9న తాలూకా కేంద్రాలలో జరిగే ఆందోళనలో సిఐటియు నాయకత్వం పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఎస్.ఎ.ఒ.పి నెం: 5/2017

గాలి విజయలక్ష్మీ ....పిటీషనర్

వర్సెస్

నిల్ ......రెస్పాండెంట్

ఈ నెంబరు పిటీషనరు అయిన గాలి రామ్‌లాల్ భార్య విజయలక్ష్మీ అనువారు తన భర్త అయిన రామ్‌లాల్ తండ్రి నాగేశ్వరరావు తన తాలూకు 160.96 గ్రాముల బంగారు ఆభరణాల విలువల రూ.4,00,000. గలవి ఆంధ్రా బ్యాంకు కోరమంగళ బ్రాంచ్, బెంగుళూరు, కర్నాటక రాష్ట్రం, 120730100011508 మరియు రెండు ఖాతాలలో గల 160.96 గ్రాముల బంగారు ఆభరణములు చనిపోయిన గాలి రామ్‌లాల్ వారసులు అయిన గాలి విజయలక్ష్మీ (పిటీషనర్) తీసుకొనుటకు గాను సక్షషన్ సర్టిఫికేట్ మంజూరు కోరి పై నెంబరు ఒపి దాఖలు చేసినది. ఇందు గురించి ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నచో తేది: 18-01-2018 ఉదయం గం10-30 నిలకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటీషనరు పేర సక్సెషన్ సర్టిఫికేట్ మంజూరు చేయబడునని కోర్టు ఉత్తర్వుల ప్రకారం యావన్మందికి తెలియజేయడమైనది.

వాయిదా తేది : 18-01-2018 **ఇట్లు**

దరిశి **వి. రంగా బిఏబిఎల్**
పిటీషనర్ తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ నెం: 9849567355.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో
ఐ.ఎ నెం. 903/17
ఇన్
ఓ.ఎస్ నెం. 96/12

కొల్లా శ్రీదేవి ....పిటీషనర్/వాది

వర్సెస్

కట్టా వెంకటసుబ్బమ్మ మరియు 14మంది ......రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు:
వట్టెంపూడి అరుణకుమారి (అలియాస్ అరుణ)
భర్త కోటిలింగం,నర్సాయపాలెం గ్రామం,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

చనిపోయిన 6వ ప్రతివాది కొల్లా వెంకన్నరావు వారసులుగా మిమ్మలను చేర్చమని కోరుచూ దాఖలు చేసిన వారసుల పిటీషన్‌లో జరిగిన ఆలస్యమును క్షమించమని కోరుచూ పిటీషనరు పిటీషన్ దాఖలు చేసియున్నది. సదరు పిటీషన్ మీ నోటీసు నిమిత్తం వాయిదా 29-1-2018 అయివున్నది. మీకేమైనా అక్షేపణలు ఉన్న యెడల పై తేదిన ఉదయం 10.30గంటలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్షమందు సదరు పిటీషను తీర్మాణింపబడునని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వులతో

ఇట్లు
ఇంటూరి హనుమంతరావు బి.కాం,బిఎల్
పిటీషనర్ తరుపు అడ్వకేట్
అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో
ఐ.ఎ నెం. 905/17
ఇన్
ఓ.ఎస్ నెం. 96/12

కొల్లా శ్రీదేవి ....పిటీషనర్/వాది

వర్సెస్

కట్టా వెంకటసుబ్బమ్మ మరియు 14మంది ......రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు:
వట్టెంపూడి అరుణకుమారి (అలియాస్ అరుణ)
భర్త కోటిలింగం,నర్సాయపాలెం గ్రామం,
మద్దిపాడు మండలం,ప్రకాశం జిల్లా.

చనిపోయిన 6వ ప్రతివాది కొల్లా వెంకన్నరావు వారసులుగా మిమ్మలను చేర్చమని కోరుచూ పిటీషనరు పిటీషన్ దాఖలు చేసియున్నది. సదరు పిటీషన్ మీ నోటీసు నిమిత్తం వాయిదా 29-1-2018 అయివున్నది. మీకేమైనా అక్షేపణలు ఉన్న యెడల పై తేదిన ఉదయం 10.30గంటలకు పై కోర్టువారి ఎదుట స్వయంగాగాని వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్షమందు సదరు పిటీషను తీర్మాణింపబడునని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వులతో

ఇట్లు
ఇంటూరి హనుమంతరావు బికాం,బిఎల్
పిటీషనర్ తరుపు అడ్వకేట్
అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో
ఐ.ఎ నెం. 904/17
ఇన్
ఓ.ఎస్ నెం. 96/12

కొల్లా శ్రీదేవి ....పిటీషనర్/వాది

వర్సెస్

కట్టా వెంకటసుబ్బమ్మ మరియు 14మంది ......రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు:
వట్టెంపూడి అరుణకుమారి (అలియాస్ అరుణ)
భర్త కోటిలింగం,నర్సాయపాలెం గ్రామం,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

చనిపోయిన 6వ ప్రతివాది కొల్లా వెంకన్నరావు వారసులుగా మిమ్మలను చేర్చమని కోరుచూ దాఖలు చేసిన వారసుల పిటీషన్‌లో జరిగిన Abetment ని రద్దు చేయమని కోరుచూ పిటీషనర్ పిటీషన్ దాఖలు చేసియున్నది. సదరు పిటీషన్ మీ నోటీసు నిమిత్తం వాయిదా 29-1-2018 అయివున్నది. మీకేమైనా అక్షేపణలు ఉన్న యెడల పై తేదిన ఉదయం 10.30గంటలకు పై కోర్టువారి ఎదుట స్వయంగాగాని వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్షమందు సదరు పిటీషను తీర్మాణింపబడునని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వులతో

ఇట్లు
ఇంటూరి హనుమంతరావు బి.కాం,బిఎల్
పిటీషనర్ తరుపు అడ్వకేట్
అద్దంకి

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్‌పి


మాట్లాడుతున్న ఎస్‌పి సత్యఏసుబాబు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్‌పి బి. సత్య ఏసుబాబు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారణ చర్యల్లో భాగంగా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు పోలీస్, రవాణా శాఖ, నేషనల్‌హైవే-16 పీడీ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తరబైపాస్‌లోని మంగమ్మ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి సత్యఏసుబాబు మాట్లాడుతూ 2016లో ప్రమాదాల్లో 569 మంది మృతి చెందినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకోవడం వల్ల 2017లో రోడ్డు ప్రమాదాల్లో 523 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా ట్రాక్టర్ల వల్ల జరుగుతున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ల ప్రమాదాల్లో 67 మంది మృతి చెందారని తెలిపారు. ట్రాక్టర్ ట్రక్కు వెనుక భాగంలో రేడియం స్టిక్కరింగ్ లేకపోవడం వల్ల రాత్రి సమయంలో వెనుక నుంచి వచ్చే వాహనాలు వచ్చి ఢీ కొంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ కు నాలుగు వైపులా రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని ట్రాక్టర్ల స్టిక్కరింగ్ చేయనున్నట్లు తెలిపారు. జేసీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా ప్రతి నెలా 3 వ మంగళవారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక చర్యలు చేపట్టడం ద్వారా కొంత మేర రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లు తెలిపారు. ఉపరవాణా కమిషనర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ట్రాక్టర్ డ్రైవర్‌కు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలన్నారు. వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టర్‌కు ప్రభుత్వం చాలా తక్కువ మొత్తంలో ట్యాక్స్ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ట్యాక్టర్ల యజమానులు తప్పని సరిగా ట్యాక్స్ చెల్లించాన్నారు. మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు ఎక్కువ స్థాయిలో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్‌పి కె.వెణుగోపాల్, డిఎస్‌పిలు బి.శ్రీనివాసరావు, జె.రాంబాబు, ఎన్‌హెచ్-16 పీడీ సాంబశివరావు, ఫ్యూజన్ గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఎండి సాధినేని సురేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ బోర్డులు అందజేత

కొప్పోలు గ్రామానికి చెందిన ఫ్యూజన్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ ఎండి సాధినేని సురేష్ ఉచితంగా ట్రాఫిక్ నియంత్రణ బోర్డులు అందజేశారు.ఈ బోర్డులను జేసీ నాగలక్ష్మి ప్రారంభించి ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యూజన్ గ్రూపు ఆఫ్ కంపెనీస్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు ఉప్పుటూరి హరికృష్ణ, సిబ్బంది చిరిమళ్ళ రామారావు, జాలిరెడ్డి, కొప్పోలు గ్రామ మాజీ సర్పంచి కాట్రగడ్డ రఘుపతి పాల్గొన్నారు.


ట్రాఫిక్ నియంత్రణ బోర్డులను ప్రారంభిస్తున్న జేసీ నాగలక్ష్మి

మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

టూరిజం శాఖ మంత్రి అఖిలప్రియ అమరావతి నుంచి నంద్యాల వెళ్తుండగా టిడిపి మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపి కార్యకర్తలు మంత్రిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దోర్నాలలోని ఎపి టూరిజం, దోర్నాల పట్టణం టూరిజం స్థలం కావడంతో అక్కడి సమస్యలను ఆమెకు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో దొడ్డా శేషాద్రి, పి.మల్లికార్జున, భీమయ్య, గాలి తాతిరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మంత్రితో టిడిపి నాయకులు

టిడిపిలో చేరిక


టిడిపిలో చేరిన నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం మండలం పెద్దనాగులవరం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వక్కలగడ్డ మల్లికార్జునరావు, మాజీ ఎఎంసి చైర్మన్ డి.వి.కృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి, నాలి కొండయ్య, పఠాన్ గులాబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మాలకొండలో ప్రముఖుల పూజలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి శనివారం పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు వచ్చి పూజలు చేశారు. రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి స్వామి వారిని దర్శించుకున్నారు. అదే విధంగా కనిగిరి మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఆరోగ్య శాఖ ఆర్‌జెడి షాలినిదేవి , డిఎంహెచ్‌ఒ రాజ్యలక్ష్మి తదితరులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నుంచి వివిధ రూపాలలో రూ.1,53,020 ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఈమని చంద్రశేఖరరెడ్డి తెలిపారు.

బిఎస్ఎస్ఎన్ రోడ్‌షో

ప్రజాశక్తి-తర్లుపాడు

స్థానిక బస్టాండు సెంటర్‌లో బిఎస్ఎన్ ఎల్ రోడ్‌షోను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ టెలికం ఆఫీసర్ ఏసుదాసు బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సుభాని, ఎస్‌కె.రహీం, రాము, సిహెచ్.శ్రీనివాసులు అన్నారు.

9న ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం


కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) కు వ్యతిరేకంగా తాలూకా స్థాయిలో ఈ నెల 9న నిర్వహించే ధర్నాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరు కావాలని మార్కాపురం తాలూకా ఎన్‌జిఒ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బివి.శ్రీనివాసశాస్త్రి, ఆర్.నాగేంద్రరెడ్డి శనివారం విజ్ఞప్తి చేశారు. ధర్నా సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 10:30గంటలకు మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సదస్సులో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఆటోబోల్తా పడి 8 మందికి గాయాలు


బోల్తాకొట్టిన ఆటో

ప్రజాశక్తి-అద్దంకి

అతివేగంగా వస్తున్న ఆటో అదుపు తప్పి మూలములుపు వద్ద బోల్తాపడిన ఘటనలో 8 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని శింగర కొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఘాట్‌రోడ్‌లో శనివారం చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా నిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన వారు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్య దర్శనయాత్రకు ఈనెల 4న బస్సులో బయలు దేరి వచ్చారు. శుక్రవారం కాకానిలో స్వామి దర్శనం అనంతరం రాత్రికి శింగరకొండకు చేరుకున్నారు. శింగరకొండలో స్వామి దర్శనం అనంతరం రెండు కుటుంబాల వారు కొండపైన లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం ఓ ఆటోను బాడుగకు మాట్లాడు కున్నారు. కొండపైకి వెళ్లి స్వామి ని దర్శించుకొని తిరిగి కిందకు వస్తున్న సమయంలో మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలోని వారు గాయ పడ్డారు. క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.


గాయపడిన జయవర్ధన్


గాయపడిన బేబిదాస్

చైన్‌స్నాచర్ అరెస్టు

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న యువకుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఆరు సవర్ల బంగారు నల్లపూసల దండను స్వాధీనం చేసుకున్నట్లు తాలూకా సిఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక తాలూకా పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... నెల్లూరు సంతపేటకు చెందిన కంచి జగదీష్ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. గత అక్టోబరు 6న మధ్యాహ్నం సమయంలో నారాయణ పాఠశాలకు వెళుతున్న టీచర్ సుభాషిణి మెడలోని నల్లపూసల దండను లాక్కొని ద్విచక్రవాహనంపై పారిపోయాడు. డిశంబరు 20న రాజీవ్ నగర్‌లోని రెబ్బవరపు సుబ్బాయమ్మ అనే మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొనే ప్రయత్నించగా ఆమె కేకలు వేయడంతో పారిపోయాడు. ఎస్‌పి ఆదేశాల మేరకు నగరంలో చైన్‌స్నాచింగ్ లపై దృష్టి సారించి ఎస్‌ఐ శ్రీనివాసరావు శుక్రవారం మధ్యాహ్నం దక్షణబైపాస్ రోడ్‌లో నిందితుడిని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ శ్రీనివాసరావు, సిబ్బంది ఎస్‌కె.అన్వర్‌బాషా, ఎస్‌కె.మౌలా, శివ పాల్గొన్నారు.

అత్తపై అల్లుడు దాడి

ప్రజాశక్తి-గుడ్లూరు

అత్త,మామపై అల్లుడు దాడిచేశాడు. ఈ ఘటన మండల పరిధిలోని రావూరులో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చెంచులు, రాగమ్మ అనే వారు తమ అల్లుడు శ్రీను వద్ద ధాన్యం బస్తాలు నిల్వఉంచారు. ఆ ధాన్యం బస్తాలు ఇవ్వాలని అడిగినందుకు ఆగ్రహించిన శ్రీను వారిపై దాడిచేశారు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలం మంచికలపాడు సమీ పంలో ఎర్రగుడిపాడు రోడ్డు పక్కన కుంటలో పడి పొన్నపల్లి ఏడుకొండలు (40) అనే వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. మంచికలపాడు గ్రామానికి చెందిన పొన్నపల్లి ఏడుకొండలు యర్రగుడిపాడు రోడ్డు ప్రక్కన ఉన్న కుంటలో రెండు రోజుల క్రితం పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒంగోలు రూరల్ సిఐ మాకినేని మురళీకృష్ణ సంఘట స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఏడుకొండలు మృతికి గల కారణాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత తెలిసే అవకాశముందన్నారు.వివిధ కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యరకమంలో సంతనూతలపాడు ఎస్‌ఐ బాషా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మృతిచెందిన ఏడుకొండలు

పొగాకు బ్యారెన్ దగ్ధం

రూ.4 లక్షల మేర ఆస్తి నష్టం

ప్రజాశక్తి - ముండ్లమూరు

కర్ర ప్రమాద వశాత్తు మొద్దు గొట్టంపై జారీ పడటంతో పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. దీంతో సుమారు రూ.4 లక్షల మేర నష్టం సంభవించింది. ఈ ఘటన మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రఘురామిరెడ్డి బ్యారెన్‌ను పొగాకు కాలుస్తున్నారు. ప్రమాద వశాత్తు పొగాకు కర్ర మొద్దు గొట్టం పై జారీ పడింది. దీంతో మంటలు చెలరేగి బ్యారెన్‌లోని పొగాకు కాలిపోయింది. ప్రమాదం గురించి తెలుసుకున్న అద్దంకి అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల మేర ఆస్థి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

అర్హులకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని 20, 21, 22, 23, 24 డివిజన్లలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం శనివారం జరిగింది. పలు చోట్ల జరిగిన సభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. పథకాలన్ని అర్హులకే అందేలా చూస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలను వర్తింపజేస్తున్నామని చెప్పారు. సభల వద్ద గర్భిణులకు సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో నగర పాలకసంస్థ కమిషనర్ వెంకటకృష్ణ, ఇంజినీర్ డి.సుందర రామిరెడ్డి, ఆర్‌ఒ మంజులాకుమారి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ప్రజా సంఘాలు

ఒంగోలుటౌన్ : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని 24వ డివిజన్‌లో శనివారం జరిగిన జన్మభూమి సభలలో పాల్గొన్న జన్మభూమి స్పెషలాఫీసర్ కళ్యాణ్‌కు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ సమైక్యతనగర్‌లో కమ్యూనిటీ హాల్ అనుమతులు కోసం గత జన్మభూమిలో అర్జీలు ఇచ్చారన్నారు. నేటికీ స్పందన లేదన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు, రేషన్‌కారులను అర్హులకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు ఎ.సీతామహాలక్ష్మి, సిఐటియు బండ్లమిట్ట జోన్ నాయకులు పి.నరసింహారావు, కాలనీవాసులు ఉన్నారు.

నేడు దాచూరి రామిరెడ్డి వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఒంగోలుటౌన్

ఈనెల 7న స్థానిక డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూలో దాచూరి రామిరెడ్డి వైద్య శిబిరం జరుగుతుందని వైద్య శిబిరం మాదాల వెంకటరావు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. షుగర్, బి.పి, ఫిట్స్, పక్షవాతం వంటి వాటికి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ వైద్యులు శ్రీమన్నారాయణ శిబిరంలో పాల్గొంటారని, ఉదయం 6 గంటల నుంచి వైద్య శిబిరం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

14న పాటల పోటీలు

ప్రజాశక్తి - కొత్తపట్నం

వైసిపి ఆధ్వర్యంలో ఈనెల14న జిల్లాస్థాయి పాటలు, పౌరణిక ఏకాపాత్రభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు బేతాళ రమేష్ బాబు తెలిపారు. ఏకాపాత్రబినాయ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండో బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ.2 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనిందుకు ఎంట్రీ ఫీజ్ రూ.100 చెల్లించాలన్నారు. పాటల పోటీల్లో పాల్గొనాలనుకునే వారు రూ.50 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

నేడు ఒంగోలులో 5కె రన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆదివారం ఉదయం 6.30 గంటలకు ప్రకాశం భవనం నుండి 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఒంగోలు నగర పాలకసంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ వెల్లడించారు. స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం నగర కమిషనర్ 5కె రన్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ 7 వేల మంది ప్రజలతో నేడు 5కె రన్‌ను నిర్వహిస్తామని, దీనిని కలెక్టర్ వి.వినయ్‌చంద్ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రకాశం భవనం నుండి బయలుదేరి రిమ్స్ మీదుగా పాత జిల్లా పరిషత్ వరకు అక్కడ నుండి ప్రకాశం భవనం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం మీదుగా ఎబిఎం జూనియర్ కళాశాల వరకు 5కె రన్ సాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వాకర్స్, ఒలింపిక్ అసోసియేషన్, యువజన సంఘాలు, విద్యార్థులు పాల్గొంటారన్నారు.

సిపిఎస్ రద్దు కోరుతూ

9న ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సిపిఎస్ రద్దు కోరుతూ జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఈనెల 9న జరిగే ధర్నాలో జిల్లాలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాటిబండ్ల చెంచయ్య, కోమటిగుంట వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ధర్నాలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు యు.కులాయప్ప పాల్గొంటారని తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ ముద్రించిన రైల్వే టైంటేబుల్, కార్మికుల సెలవులు, వివాహాల ముహూర్తాల బ్రోచర్‌ను శనివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆవిష్కరణలో కాంప్లెక్ కమిటీ అధ్యక్షులు తాతా వెంకట చెంచయ్య గుప్త, ఇన్‌చార్జి సెక్రటరీ చక్కా రాధాకృష్ణమూర్తి ఉన్నారు.

బీమ్-కారెగావ్ ఘటన వెనుక బిజెపి హస్తం

సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మజుందర్
అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ నిరసన

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

బీమ్-కారెగావ్ ఘటన వెనుక బిజెపి హస్తం ఉందని, మతోన్మాదులను ప్రోత్సహిస్తూ మతతత్వ రాజ్యస్థాపన కోసం ఉవ్విళూరుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మజుందర్ విమర్శించారు. బీమ్-కారెగావ్‌లో జరిగిన హింసను ఖండించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ మజుందర్ మాట్లాడుతూ లౌకిక రాజ్యానికి తూట్లు పొడిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బిజెపి మతోన్మాద చర్యలను దేశ ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి శ్రమజీవులు, బలహీనవర్గాలపై దాడి చేస్తూ నిత్యం ప్రజాస్వామ్యానికి విఘాతం కల్గించడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. బీమ్-కారెగావ్‌లో కూడా అదే రుజువయిందన్నారు. దళితులు, బలహీనవర్గాలు, కష్టజీవులు ఏకమై దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీను, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ సమాజంలో ప్రజల మధ్య అంతరాలు మరింత పెంచేందుకు పాలకులు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. గిరిజనులపైనా, మైనార్టీలపైనా, సాహితీవేత్తలపైనా భౌతిక దాడులకు పూనుకుంటున్నారని విమర్శించారు. ఈ దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి అత్తంటి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ కన్వీనర్ కొప్పోలు సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వినోద్, సిహెచ్.సుధాకర్, సిఐటియు నాయకులు టి.మహేష్, రమాదేవి, తంబి శ్రీను, ఆవాజ్ నాయకులు హుస్సేన్, కెవిపిఎస్ నాయకులు టి.రామారావు, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.బాలకృష్ణ, వి.బాలకోటయ్య పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు కోసం

29న కలెక్టరేట్ వద్ద ధర్నా

ఒంగోలుటౌన్ : యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 29న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నామని, దీనిని జయప్రదం చేయాలని యాదవ జెఎసి జిల్లా కన్వీనర్ మిరియం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. యాదవ జెఎసి నియోజకవర్గ కన్వీనర్ల సమావేశం జెఎసి కార్యాలయంలో శనివారం జరిగింది. సమావేశంలో మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ యాదవులు అనేక విధాలుగా వెనుకబడి ఉన్నారన్నారు. పశువులు, గొర్రెలు మేపుకుంటూ చాలిచాలని ఆదాయంతో జీవిస్తున్నారన్నారు. యాదవుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 29న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కె.కోటి, సిహెచ్ శ్రీనివాసులు, టి.దొర, అప్పారావు, కె.శివయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే

మరో పోరాటానికి సన్నద్ధం

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సామ్రాజ్యం

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరో పోరాటానికి సన్నద్ధమవుతామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సామ్రాజ్యం హెచ్చరించారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో సామ్రాజ్యం మాట్లాడారు. జిఒనెం 279ను వ్యతిరేకిస్తూ ఐదు రోజులు పాటు సమ్మెను జయప్రదం చేసి విజయం సాధించిన కార్మికులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. డిసెంబర్ 16న డిఎంఎ సమక్షంలో జరిగిన చర్చలులో స్పష్టమైన హామీ రాకపోవడంతో 18 నుండి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. జెఎసితో చర్చించకుండానే ఎఐటియుసి సమ్మె నుండి విరమించుకున్నారన్నారు. అయినా కూడా వారి వెనుక ఉన్న కార్మికులు సమ్మెకు సహకరించడం ఐక్యతను సూచిస్తుందన్నారు. జెఎసి నిర్ణయానికి భిన్నంగా కార్మిక వర్గానికి ద్రోహం చేసి సమ్మెనుండి వైదొలగడం ఎవ్వరి ప్రయోజనాలు కోసమని ప్రశ్నించారు. సమ్మెను సహించలేని ఎఐటియుసి సిఐటియుపై బురద చల్లుతుందని విమర్శించారు. కార్మికుల ఐక్యతను చెడకొట్టడం, కార్మికవర్గాన్ని పక్కదారి పట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. సమ్మె విరమించినట్లు ప్రకటించినా కూడా ఒంగోలు, కందుకూరులో ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారని గుర్తు చేశారు. సమ్మె ద్వారా కార్మికులను గందరగోళం చేసే ప్రకటనలు మాని సమస్యలపై పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు, నగర కార్యదర్శి యు.రత్నకుమారి, నాయకులు రంపతోటి శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న సామ్రాజ్యం

మన ఊర్లో సినిమాలు

గొరంట్ల - 1 - ఒక్కక్షణం
గొరంట్ల - 2 - అమేజాన్
గొరంట్ల - 3 - జుమాంజీ
గొరంట్ల - 4 - ఇంటీరియర్
రత్నమహల్ - ఒక్కక్షణం
గోపి - ఎంసిఎ
తులసీరాం - పాజెక్ట్ జడ్
సత్యం - హలో
జయరాం - గరుడవేగ
సాయిసరోజ్ - టు కంట్రీస్

రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో రూ.ల్లో) నిన్నటివి

టమోట	9	మునక్కాయలు	120
వంకాయలు	20	బంగాళాదుంప	16
దోసకాయలు	18	బీట్‌రూట్	26
బెండకాయలు	32	పొట్లకాయ	24
దొండకాయలు	20	పెద్దచిక్కుడు	38
కాకర	34	గోరుచిక్కుడు	24
బీరకాయలు	30	చామదుంప	34
క్యాబేజీ	20	క్యారెట్	50
బీన్స్	34	సొరకాయ	13
పచ్చిమిర్చి	22	అరటికాయ	6

సాగునీరు వృథా

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల తహశీల్దారు కార్యాలయం సమీపంలో సాగరు పైపులైను వాలు వద్ద సాగునీరు వృథాగా పోతుంది. ఈపైపు లైను మండలంలోని పలుగ్రామాలకు వెళ్తుంది. ఇదొక్కటే కాదు ఇలాంటివి మరికొన్ని ఉన్నాయి. దీంతో నీరు కలుషితమౌతుంది. జాతీయ రహదారి పక్కనే నీరువృథాగా పోతున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరస్తున్నారు.

పొదిలి విద్యార్థికి డాక్టరేట్

ప్రజాశక్తి-పొదిలి



మృత్యుంజయరావు

స్థానిక పుల్లర్ పేటకు చెందిన గొల్లపూడి కార్తీక్ చక్రవర్తికి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. గొల్లపూడి జాన్ మృత్యుంజరావు సుభాషిణిల కుమారుడు కార్తీక్ ఇటీవల విశ్వవిద్యాలయంలో డాక్టర్ నాగరాజు బట్టు పర్యవేక్షణలో హ్యూమర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో 'వాల్టీ ఆఫ్ వర్క్ లైఫ్ ఆఫ్ నర్సెస్ అండ్ పారామెడిక్స్ ఇన్‌ది సెలక్టెడ్ హెల్త్ కేర్ యూనిట్స్ ఆఫ్ హైదరాబాద్ ఏ కంప్యారిటివ్ స్టడీస్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, బందు మిత్రులు, సతీమణి శృతిలు అభినందనలు తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-రాచర్ల

మండలంలోని జె.పుల్లలచెరువు సమీపంలో వెలసిన శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి శనివారం హుండీ ఆదాయం రూ.31,076 వచ్చినట్లు ఆలయ ఇఓ చంద్రశేఖర్ తెలిపారు. దర్శనం ద్వారా రూ.1825, తలనీలాల ద్వారా రూ.840, అర్చన టిక్కెట్ల ద్వారా రూ.2184, స్వామివారి హుండీ ఆదాయం రూ.25415, శివాలయం హుండీ ద్వారా రూ.667, వాహన పూజ టిక్కెట్ల ద్వారా రూ.150, వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బి.గాలెయ్య, కమిటి మెంబర్లు పత్తి మోహన్, గజ్జ పుల్లాయ్య, సిబ్బంది రాజేశ్వరరావు, రాంబాబు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని నడిగడ్డ గ్రామంలో బద్దిగం చలమారెడ్డి గడ్డివామి విద్యుత్ షాక్‌సర్క్యూట్‌తో శనివారం సాయంత్రం దగ్ధమైంది. విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటన స్ధలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. దాదాపు గడ్డి విలువ రూ.30వేలు ఉంటుంది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో విద్యుత్ కండక్టర్ వైర్ల స్థానంలో కేబుల్ వైర్లు అమరస్తున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎడిఇ ఎస్.బాలఅంకయ్య శనివారం తెలిపారు. పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీ, ఒంగోలు రోడ్డు, ఆర్టీసి బస్టాండు వెనుక ప్రాంతం, చెన్నకేశవనగర్, రేడియో స్టేషన్, దొడ్డా వారి వీధి, కంభం బస్టాండు, మార్కెట్ సెంటర్, దోర్నాల బస్టాండు సెంటర్, అయ్యప్పస్వామి దేవస్థానం ఏరియా, మున్సిపల్ కార్యాలయం ఏరియా, రెడ్డి కాలేజ్ సెంటర్, గొర్లగడ్డ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

కొనకనమిట్లలో నీటి కటకట

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలకేంద్రం కొనకనమిట్ల దళితవాడల్లో మంచినీటికి కటకట ఉంది. ఇక్కడ 250కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్బజలాలు పూర్తిగా అడుగంటాయి. దీంతో చేతిపంపుల్లో నీరుతగ్గింది. పదకొండు చేతిపంపులకు గాను మూడుమాత్రమే అరకొరగా పనిచేస్తున్నాయి. వచ్చే కొద్దిపాటినీరు సరిపోవడంలేదు. సాగరుపైపులైను అరకొరగా ఏర్పాటుచేశారు. పూర్తిస్థాయిలో పైపులైన్ను పొడిగించాల్సిఉంది. ఈ నీరు వారానికి రెండు మూడురోజులు మాత్రమే సరఫరా అవుతున్నాయి. ట్యాంకు నీరుకూడ అంతంతమాత్రమే. దీంతో కాలనీలల్లో నీటిసమస్య ఏర్పడింది. గతంలో నీటిసమస్య ఇంతకన్నా త్రీవంగా ఉన్నప్పుడు ట్రాక్టర్లద్వారా సరఫరాచేశరేకానీ ఒక్కడీప్ బోరుకూడా దళితవాడల్లో ఏర్పటు చేయలేదు.అవసరంలేని చోటవేశారు కానీ ఇక్కడమాత్రము ఎందుకు వేయలేదని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అధికారుల్లో కూడా చిన్నచూపే...!

రామాలయంవద్ద, మరి కొన్ని చోట్ల డీప్ బోర్లు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికురాలు పిల్లి బాలఅంకమ్మ కోరుతున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



అరకొర నీటి కోసం మహిళల అగచాట్లు

తాగునీటి సమస్య వాస్తవమే: సర్పంచి పొనుగోటి నారాయణమ్మ



గ్రామంలో మంచి సమస్య ఉన్నది వాస్తవమే. దళితవాడలో డీప్ బోరు ఏర్పాటు చేయాలని అధికారులకు ఇప్పటికే కోరాను. త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తా. సాగరుపైపులైను పొడిగింపునకు పధానకూడల్లో కుళాయిలు ఏర్పాటునకు నిదులుమంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభించి తాగునీటిసమస్యను తీరుస్తాం.

రసాభాసగా జన్మభూమి

ప్రజాశక్తి-పొదిలి

మండలంలో శనివారం జరిగిన 'జన్మభూమి – మాఊరు' గ్రామసభ కంభాలపాడు గ్రామంలో రసాభాసగా సాగింది. సర్పంచ్ పులగొర్ల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామంలో గృహ నిర్మాణంపై ప్రజలు అధికారులను నిలదీశారు. నాలుగు దఫాలుగా అర్జీలు పెట్టుకున్న తమకు మంజూరు కాలేదని ఇటీవల నూతనంగా దరఖాస్తు చేసిన వారికి ఎలా మంజూరు చేశారని అధికారులను నిలదీశారు. హౌసింగ్ డిఇ లక్ష్మీనారాయణ జోక్యం చేసుకుని గతంలో దరఖాస్తు చేసిన వారి వివరాలు ఇస్తే వారికి మంజూరు చేయిస్తామన్నారు. అదేవిధంగా రేషన్‌కార్డుల మంజూరులో కూడా అధికారుల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని బాధితులు వాపోయారు. అర్హులైన వారికి అన్యాయం చేస్తున్నారని నినాదాలు చేశారు. వృద్ధులకు ఫించన్ల మంజూరులో అర్హులకు ఇవ్వడం లేదంటూ గ్రామస్థులు సభను అడ్డుకున్నారు. ప్రభుత్వ పథకాలు సరిగా అర్హులకు ఇవ్వడం లేదని గ్రామస్థులు నినాదాలు చేయడంతో సభ రసాసాగా మారింది. ఒక దశలో సమస్యను సర్పంచి సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.



జన్మభూమిలో అధికారులతో వాగ్వాదం

దీంతో సభను అర్ధాంతరంగా ముగించారు. నందిపాలెంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ రాజమ్మ అధ్యక్షతన తహశీల్దార్ పి.విద్యాసాగరుడు అధికారులు పాల్గొన్నారు. ఆయా గ్రామ సభల్లో ఎంపిపి కె. నరసింహారావు, ఎంపిడిఓ రత్నజ్యోతి, ఇఓఆర్‌డి రంగనాయకులు, డిటి జానీబేగ్, సిడిపిఓ కృష్ణవేణి, ఎఇలు నారాయణరెడ్డి, నారాయణస్వామి, శ్రీనివాసులు, ఎఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నైపుణ్యంతో కూడిన విద్య అవసరం



మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర

ప్రజాశక్తి-పొదిలి

విద్యార్థులు మంచి క్రమ శిక్షణ నైపుణ్యాలతో కూడిన విద్యను నేర్చుకొని సమాజంలో మంచి చెడులు తెలుసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర అన్నారు. శనివారం స్థానిక మహర్షి ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీపతి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు షేక్ షబ్బీర్, డి. వెంకటేశ్వర్లు, కె. నరసింహారావులు, బి. హరిప్రసాద్, ప్రకాశం జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ శివప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ కార్యదర్శి విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

సమస్యలు పరిష్కారమే జన్మజన్మభూమి–మాఊరు ముఖ్యఉద్దేశ్యం అని జన్మభూమి ప్రత్యేకాధికారి బిరాంకుమార్ అన్నారు. శనివారం మండలంలోని గొట్లగట్టు, కాట్రగుంట గ్రామాలల్లో జన్మభూమి–మాఊరు గ్రామసభలు జరిగాయి. గొట్లగట్టుగ్రామంలో జరిగినసభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమపథకాలు అందించాలని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు. జటొపిటిసి మెట్టు వెంకటరెడ్డి,మాజీ జటొపిటిసి పి జయదేవ్‌కుమారులు మాట్లాడుతూ గొట్లగట్టుగ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభించి నాలుగేళ్ళుగడుస్తున్నా నేటికిరెగ్యులర్ వైద్యాధికారిని, సిబ్బందిని నియమించక పోవడంతో చుట్టూ 12గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. త్వరలో సిబ్బందిని నియమించాలని రాంకుమార్‌కు విన్నవించారు. సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. గొట్లగట్టు ఉన్నతపాఠశాల విద్యార్థులు సురేష్, దుర్గాప్రసాదులు ఖోఖోలో జాతీయ స్థాయిలో సత్తా చాటడంతో నగదు ప్రోత్సాహం అందజేశారు. కార్యక్రమములో ఎంపిడిఓ దారా హనుమంతరావు, తహశీల్దారు మిడతల జ్వాలానరసింహం, సర్పంచి పివెంకటరత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోసం ఐక్య ఉద్యమం

ప్రజాశక్తి-పొదిలి

ప్రభుత్వం ఉద్యోగులపై నూతనంగా ప్రవేశపెట్టిన సిపిఎస్ రద్దుకు మూకుమ్మడి పోరాటాలకు సిద్ధపడాలని ఎన్‌జిఓ సంఘం తాలూక అధ్యక్షులు నారు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 9న అన్ని ప్రాంతాల తాలూక కేంద్రాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సిపిఎస్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ధర్నాలో ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక తీసుకొచ్చేందుకు పోరాటాలు ఉదృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సంఘం నాయకులు షేక్ రఫీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. రమణారెడ్డి, జెఎసి నాయకులు కాశిరెడ్డి, వెంకటేశ్వర్లు, పి. జవహర్, బిటిఎ నాయకులు ఎన్. శ్రీనివాసులు, ఫెన్షనర్ అసోషియేషన్ నాయకులు బాదుల్లా, బ్రహ్మం, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

షాదీఖానాకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-పొదిలి

ముస్లింల సంక్షేమం కోసం పొదిలి షాదీఖానాకు రూ.8లక్షలు మంజూరైనట్లు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాటూరి నారాయణబాబు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రం ఒంగోలులో శాసన మండలి సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని నారాయణబాబు కలిశారు. ఈ సందర్భంగా పొదిలి మండలంలో మంచినీటి సమస్య పరిష్కారానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. నీటి ఎద్దడి తీవ్రంగా పెరుగుతుందని ట్యాంకర్ల సరిపోవడం లేదన్నారు. ఎస్ఎస్ ట్యాంకు మంజూరుకు కృషి చేయాలన్నారు. మండల జన్మభూమి కమిటీ అధ్యక్షులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది ఎస్ఎం బాష, తదితరులు ఉన్నారు.

నేడు పొదిలిలో 5కె రన్

ప్రజాశక్తి-పొదిలిటౌన్

పొదిలి పట్టణంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కె రన్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో రత్నప్రభ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి పాతూరు వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

ఇస్లాంలో ఉగ్రవాదానికి చోటులేదు

ప్రజాశక్తి-పొదిలిటౌన్

ఇస్లాం మతం ఉగ్రవాదాన్ని ఎక్కడ ప్రోత్సహించదని పరమత సహనమే ఇస్లాం నైజమని బ్రదర్ షఫీ, బ్రదర్ సిరాజ్‌ఉర్ రహమాన్‌లు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో జరిగిన సభలో 'సామాజిక రుగ్మతలు' అనే అంశంపై వారు మాట్లాడారు. ఉగ్రవాదంతో ఇస్లాంను ముడిపెట్టడం సరికాదన్నారు.. ఇతరులకు మేలు చేయాలనే అల్లా ఖురాన్‌లో చెప్పారన్నారు. ప్రపంచ యుద్ధాల నేపథ్యాలను వివరించారు.

విద్యార్థులు బాధ్యతగా చదవాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

విద్యార్థులు బాద్యతగా చదవి ఉన్నత స్థాయికి చేరాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మర్రిపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లను అందజేశారు. రాష్ట్రంలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన స్టడీ మెటీరయల్‌ను విద్యార్థులకు అందిస్తున్నామని అవి వారికి ఎంతో ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. హెచ్ఎం ఎం బాలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టడీమెటీరియల్ దాత, ఎంపిపిఎస్ చౌటపల్లి ఉపాధ్యాయిని పి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పూజలు

పొదిలి : ధనుర్మాస సందర్భంగా పొదిలి వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో శ్రావణి ఎస్టేట్‌లోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు నేలమాలిగలలో వేంచేసిన శ్రీ అనంత పద్మనాభ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా 108 మంది మహిళలు కళశాలతో జలం, పాలు ఊరేగింపుగా తీసుకొచ్చి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ సేవా సమితీ వారు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, వాసవీ 11ఫ్రెండ్స్, వాసవి వనిత కపుల్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బిల్లులు రాలేదని లబ్ధిదారుల ఆందోళన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

తమ సొంత డబ్బులతో మరుగుదొడ్లు నిర్మించుకున్నామని, ఇంతవరకు బిల్లులు రాలేదని పలువురు లబ్ధిదారులు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఎనికపాడులో శనివారం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పలు సమస్యలపై అర్జీలు వెల్లువలా వచ్చాయి. బిల్లులు చెల్లించకపోవడంపై జన్మభూమి కమిటీ సభ్యుడు గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులతో సంబంధిత అధికారులకు అర్జీలు ఇప్పించాడు. గుమ్మళంపాడులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నీలకంఠేశ్వరరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

పోరంబోకు భూమి ఆన్‌లైన్‌పై నివేదిక

పి.గుడిపాడులోని 4.52 ఎకరాల పోరంబోకు స్థలాన్ని పక్కమండలం వారికి ఆన్‌లైన్ చేసిన వైనాన్ని ఆలస్యంగా గుర్తించిన సంతనూతలపాడు తహశీల్దార్ నీలకంఠేశ్వరరావు సంబంధిత రిపోర్టును ఆర్‌డిఒకి శనివారం పంపారు. మండలంలోని పిడతలగుడిపాడు జన్మభూమి - మాఊరు కార్యక్రమం శనివారం జరిగింది. సభలో అక్కడి దళితులు అక్రమ ఆన్‌లైన్‌పై ధ్వజమెత్తారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాడుతుంటే తమకి దక్కాల్సిన భూమిని లంచాలు తిని ఇతరులకు ఎలా ఇస్తారని మండిపడ్డారు. దీంతో ప్రజా ప్రతినిధులు కలుగజేసుకుని ఆన్‌లైన్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆన్‌లైన్‌ను రద్దు చేయడానికి సిఫార్సులు పంపారు.

నాగులుప్పలపాడు : మండలంలో చెకూరుపాడు, మద్దిరాలపాడు, సిహెచ్ ఉప్పలపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. చెకూరుపాడులో జరిగిన సభలో ఎమ్మెల్సీ కరణం బలరాం కృష్ణమూర్తి, మద్దిరాలపాడులో సంతనూతలపాడు ఇన్‌చార్జి బిఎన్ విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కవితాచౌదరి, తహశీల్దార్ జి.సుజాత, ఇఒఆర్‌డి సుబ్బారావు, ఎంపిపి వీరయ్యచౌదరి, ఆయా గ్రామాల సర్పంచులు వెంకటరావు, చిన్నయ్య, సుశీల పాల్గొన్నారు.

బూచేపల్లి కళాశాలలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక బూచేపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలైట్ టెక్నికల్ టీమ్ ఆధ్వర్యంలో ఇసిఇ విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించిన వర్క్‌షాప్ ముగిసింది. ఈ సందర్భంగా ఇసిఇ హెచ్‌ఒడి టి.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పిసిబి డిజైన్ అంశంపై శనివారం పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చామన్నారు. కళాశాల ఛైర్మన్ బూచేపల్లి సుబ్బారెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మలు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు, ఎఒ కోటిరెడ్డి, ఇసిఇ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్స్ అందజేశారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు తిరుమలశెట్టి రవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు శిద్దా సురేష్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్‌ల చేతుల మీదుగా స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి ముప్పూరి చలమయ్య, నాయకులు పోకూరి రామకృష్ణారెడ్డి, పిఎస్.మూర్తి, గుడిపూడి ప్రసాద్, యడ్లపల్లి రామబ్రహ్మం పాల్గొన్నారు.

శనగ పంట పరిశీలన

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండలంలోని ఒమ్మెవరం, పొతవరం, ఇంకొల్లు మండలంలోని పావూలూరులో మిరప, శనగపంటలను శాస్త్రవేత్త జి.రమేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పైర్లు పూత, కాయ దశలో ఉన్నాయని వర్షాబావ పరిస్థితుల వల్ల పైర్లు బెట్టకు వచ్చాయన్నారు. దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. వాటని అధిక మించడానికి పలు సూచనలు చేశారు. కొమ్మ ఎండు తెగులు నిరావణకు సలహాలిచ్చారు.

కళాశాల బస్సు బోల్తా

- నలుగురికి తీవ్రగాయాలు
- మరికొందరికి స్వల్పగాయాలు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

కళాశాల బస్సు అదుపుతప్పి బోల్తా పడి నలుగురు తీవ్రగాయాలపాలైన సంఘటన నాగన్నవాగు సమీపంలో శనివారం చోటు చేసుకుంది. మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానిక విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.... ఒంగోలు ఓ కాలేజీ బస్సు ఇంకొల్లు నుంచి కొణికి, దుద్దుకూరు, రాచపూడి, కండ్లగుంట, ఒమ్మెవరం ఉప్పుగుండూరు తదితర గ్రామాలకు చెందిన 35 మంది విద్యార్థులను ఎక్కించుకుని కళాశాలకు వస్తుంది. ఉప్పుగుండూరు దాటిని తర్వాత నాగన్నవాగు సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో విద్యార్థులు హడలి పోయారు. ఏం జరుగుతుందో వారికి తెలియలేదు. ఒక్కసారిగా పెద్ద పెద్ద అరుపులతో, ఆ ప్రాంతం దద్దరిల్లింది. పక్కనే ఉన్న స్థానికులు బస్సు అద్దాలు పగల కొట్టి విద్యార్థులను బయటకు తీశారు. వారిలో కండ్లగుంట గ్రామనికి చెందిన సుస్మితి, దార దివ్వ, ఇంకొల్లు మండలం కొణికి గ్రామానికి చెందిన బోజ్జా స్వాతి, చేబ్రోలు శ్రీలక్ష్మీలకు తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యంతోపాటు 216 జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో లోపం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు, విద్యార్థులు తెలిపారు. రహదారి నిర్మాణంలో గ్రావెల్ వెయ్యాల్సి చోట మట్టి ఉండడంతో ప్రమాదానికి కారణమని తెలుపుతున్నారు. బస్సుబోల్తా పడిన ప్రదేశంలో విద్యుత్ స్తంభం ఉంది. స్తంభాన్ని ఢీకొని ఉంటే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని స్థానికులు తెలిపారు. బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఘటన స్థలానికి చేరుకొని బస్సుకు సంబంధించిన కాగితాలను పరిశీలించారు. అన్ని సక్రమంగా ఉన్నాయని తెలిపారు. ఆయనతో పాటు ఎస్‌ఐ వి. అజయ్‌బాబు ప్రమాదాలను గల కారణాలను అడిగి తెలుసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నేడే చీమకుర్తిలో 5కె రన్

ప్రజాశక్తి-చీమకుర్తి

పట్టణంలో నేడు ఉపాధ్యాయులతో, విద్యార్థులతో 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ తిరుపతి కిషోర్‌బాబు తెలిపారు.

ఉదయం ఆరుగంటలకు స్థానిక ఎన్‌ఎస్‌పి కాలనీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నుంచి బూచేపల్లి ఇంజినీరింగ్ కళాశాల వరకు 5కె రన్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆదివారం పాఠశాలలకు సెలవు లేదు

జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కూడా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నభోజనం పెట్టాలని, యాప్ కూడా పనిచేస్తుందని అన్నారు. సెలవు ఇవ్వొద్దని హెచ్చరించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

చీమకుర్తి : కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో కె.అగ్రహారం శ్రీవెంకటేశ్వరస్వామిదేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను కంపెనీస్ అధినేత శిద్దా వెంకటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలపోటీలు శరీర ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈనెల 8న కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. 10న పెద్దలకు తాడులాగు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్చీలు ఆట, లెమన్ స్పూన్, వెనక్కి నడవడం వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9573736053, 9515151600, 9676764815, 9985611285 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిపాటి రాంబాబు, కృష్ణసాయి గ్రానైట్స్ మేనేజర్ బి.కమలాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న శిద్దా వెంకటేశ్వరరావు

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాయడం బాధాకరం

ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షులు వి.సుందరరామ్

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్

ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాయడం బాధాకరమని, చిన్నచిన్న విద్యాసంస్థలకు, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇబ్బందికరంగా ఉన్న సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్ రికగ్నైజేషన్ యాక్ట్ 2017ను రద్దు చేయాలని ఎపి ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.సుందరరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా సమన్వయ కమిటీ స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో శనివారం జరిగింది. నాయకులు ఎస్‌డి కరిముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుందరరామ్ మాట్లాడారు. ప్రభుత్వం ఒక విద్యార్థికి నెలకు రూ.3600 ఖర్చుపెడుతుంటే కేవలం రూ.250 నుండి 300లోపు ఫీజు తీసుకుంటూ నాణ్యమైన విద్యనందిస్తున్న చిన్నచిన్న విద్యాసంస్థలను ప్రోత్సహించడంలేదన్నారు. చిన్నవిద్యాసంస్థలను ప్రోత్సహించాలని కోరారు. ప్రయివేట్ విద్యాసంస్థలను కార్పొరేట్, సెమీ కార్పొరేట్, బడ్జెట్ స్కూల్స్‌గా విభజించాలన్నారు. సిసిఇ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ విద్యాసంస్థలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు. స్కూల్ బస్ ఇన్సూరెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. సింగిల్ విండో సిస్టమ్‌ను అనుసరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అప్సా రాష్ట్ర అదనపు జనరల్ సెక్రటరీ సిహెచ్.రాము, రాష్ట్ర కోశాధికారి జి.హరిబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగభూషణం, కె.ప్రభాకరరావు, నాయకులు ఎన్.రాజారావు, ఆర్‌వి రఘునాథ్‌బాబు, టి.శ్రీనివాసరెడ్డి, ఎ.బ్రహ్మయ్య, వి.రమేష్ ఉన్నారు.

అంగన్‌వాడీలకు జన్మభూమి దండగ

ప్రజాశక్తి - ఒంగోలుటౌన్

జన్మభూమి కార్యక్రమం అంగన్‌వాడీలకు దండగలా మారిందని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమానికి జిల్లాకు రూ.1.5 కోట్లు విడుదల చేసిం దన్నారు. అంగన్‌వాడీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అంగన్‌వాడీలపై ఒత్తిడి తెచ్చి జన్మభూమి సభల్లో సీమంతాలు, అన్నప్రాసనలు, న్యూట్రేషన్ స్టాల్స్‌ను పెట్టిస్తు న్నారన్నారు. రెండేళ్ల నుండి టిఎ బిల్లులు ఇవ్వలేదన్నారు. అన్న అమృత హస్థం బిల్లులు జులైలో ప్రారంభిస్తే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తహశీల్దార్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

జెసికి దళిత నాయకుల వినతిపత్రం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దళితుల పట్టా భూమిని శ్మశాన భూమిగా మారుస్తూ సర్వే రాళ్లు వేయించిన టంగుటూరు తహశీల్దార్ రాజ్యలక్ష్మిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సంయుక్త కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని దళిత నాయకులు కోరారు. జెసి నాగలక్ష్మిని శనివారం కలిసిన దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, కొండమూరి ప్రకాష్, జూలియన్‌లు మాట్లాడుతూ టంగుటూరు మండలం కొణిజేడు గ్రామ సర్వే నెంబర్ 141, 2143, 144, 160 పట్టా భూముల్లో 2 ఎకరాలను శ్మశానం కోసమని టంగుటూరు తహశీల్దార్ శుక్రవారం రోజు రాత్రికి రాత్రే ఆర్‌ఐ, సర్వేయర్, విఆర్‌ఒలను పంపించి రాళ్లు పాతించారన్నారు. దళితుల పట్టా భూములలో రాళ్లు పాతేటప్పుడు సంబంధిత దళిత పట్టాదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని పేర్కొన్నారు.



పాటో ఉంది.. ఒఎన్‌జి దళిత్

ఎస్‌సిలనే చిన్న చూపుతో టిడిపి నాయకుల కనుసన్నలలో చట్టవిరుద్ధంగా తహశీల్దార్ దళితుల భూమిని కబ్జా చేశారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సవరణల చట్టం 2015 సెక్షన్ జి ప్రకారం టంగుటూరు తహశీల్దార్‌పై కేసు నమోదు చేయాలన్నారు. శ్మశాన స్థలానికి, ఇళ్ల స్థలాలకు, ఇతర అవసరాలకు ప్రభుత్వ భూమిని సేకరించాలన్నారు. ఇతరుల పట్టా భూములను తీసుకునేటప్పుడు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చని చట్టం చెబుతుందన్నారు. కొణిజేడు గ్రామంలో దాసరి నారయ్యకు చెందిన 78 సెంట్లు, దాసరి కోటేశ్వరరావుకి చెందిన 62 సెంట్లు, బత్తుల కొండయ్యకు చెందిన 94 సెంట్లు, దాసరి ధనుంజయకు చెందిన 62 సెంట్లు, బత్తుల సుబ్బారావుకి చెందిన 94 సెంట్లు సుమారు 7 ఎకరాలు భూమిలో 2 ఎకరాలు శ్మశాన భూమిగా నిర్ణయించి తహశీల్దార్ సర్వే రాళ్లు వేయించాన్నారు.

దళిత పట్టా భూమిని ఎటువంటి రెవెన్యూ పరిశీలన జరపకుండానే శ్మశాన స్థలం కింద మార్చారని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టం 2015 ప్రకారం కేసు నమోదు చేయాలని జెసిని కోరి భూములను సంబంధించిన డాక్యుమెంట్లను చూపించారు. జెసికి ఫిర్యాదు చేసిన వారిలో దళిత భూ బాధితులు ఉన్నారు.

తైక్వాండో విద్యార్థులకు బంగారు పతకాలు


చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థుల దృశ్యం

ప్రజాశక్తి-చీరాల

ఆచార్య నాగార్జున యూనివర్సిటి స్థాయిలో చిలకలూరిపేటలోని చుండి రంగనాయకులు డిగ్రీ కళాశాలలో ఈనెల 5న నిర్వహించిన యూనివర్సిటి స్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక చైతన్య భారతి డిగ్రీ కళాశాలకు రెండు బంగారు పతకాలు వచ్చాయని కళాశాల ప్రిన్సిపల్ సోమేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ బిఎస్సీ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాయితేజకు పురుషుల విభాగంలో, బికాం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వినీతకు మహిళల విభాగంలో బంగారు పతకాలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శిక్షణ ఇస్తున్న 2డాన్ బ్లాక్ బెల్ట్ నేషనల్ రిఫరీ సయ్యద్ సలావుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. యూనివర్సిటి స్థాయిలో నిర్వహించి వివిధ పోటీల్లో మొదటి బహుమతి రావడం ఇది నాల్గవదని సోమేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రాంబాబు, సురేష్, ఉస్మాన్, వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, గెలుపొందిన విజేతలను అభినందించారు.

చీరాల రూరల్ : గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ఈనెల 5న జరిగిన తైక్వాండో పోటీల్లో వివిధ పతాకాలను స్థానిక వైఏ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 9మంది సాధించారు. వారిలో ముగ్గురైన పి మాధురి, పి హిందుజ, వి దుర్గాకళ్యాణి గోల్డ్‌మెడల్, ఐదుగురైన జె శ్రావణి, కె శిరీషా, ఎం సంధ్యారాణి, వి మానసప్రియ, బి నాగలక్ష్మీలు సిల్వర్ మెడల్, లక్ష్మీ బ్రోన్జ్ మెడల్ సాధించారు. ఈ తొమ్మిది మందిలో ముగ్గురైన కె మహేశ్వరమ్మ, పి మాధురి, వి దుర్గాకళ్యాణిలు ఆల్‌ఇండియా యూనివర్సిటికి



వైఏ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల దృశ్యం

ఎంపికయ్యారు. వీరు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఫిబ్రవరి 17, 18, 19తేదీల్లో జరిగే తైక్వాండో పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కళాశాలల శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. సభలో గెలుపొందిన విద్యార్థినులను తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్ సలామ్, కోచ్ సలావుద్దీన్‌లను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి వెంకయ్య, డబ్ల్యుఇసి కన్వీనర్ బి సుజాత, సభ్యులు డి కుమారి, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

సుబ్బులు కేసును సిబిఐకి అప్పగించాలి

ప్రజాశక్తి-చీరాల రూరల్

ఇటీవల గవినివారిపాలెంలో హత్యకు గురైన దేవర సుబ్బులు హత్య కేసును సిబిఐకు అప్పగించాలని ఆ కేసులో నింధితులందరిని వెంటనే అరెస్టు చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ మోహన్‌కుమార్‌ధర్మా, పౌరహక్కుల సంఘ నాయకులు దుడ్డు విజయసుందర్‌లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హత్యకు కారకులైన ఎంఎల్ఎ అనుచరులను అరెస్టులు చేయకుండా మృతురాలి కుటుంబానికి అండగా నిలబడిన దళిత గిరిజన ప్రజాసంఘాల, వివిధ పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ధారుణమన్నారు. మృతురాలి కుమార్తె నాగలక్ష్మీపై దాడి జరిగిన కేసులో రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత ముద్దాయిలను అరెస్టు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. చీరాలలో పోలీసులు, హత్యకేసులో ముద్దాయిలు ఎంఎల్ఎకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని కావున ఈ కేసులో సుబ్బులు కుటుంబానికి అన్యాయం జరుగుతుందని కాబట్టి ఈ కేసును సిబిఐకు అప్పచెప్పి మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

9న సిపిఎస్ రద్దు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి-చీరాల రూరల్

సిపిఎస్ రద్దు కోరుతూ రాష్ట్ర పింఛన్ సాధన సమితి పిలుపు మేరకు చీరాల తహశీల్దారు కార్యాలయం వద్ద ఈనెల 9న జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని సాధన సమితి నూతన కన్వీనర్ సిహెచ్ శేషుబాబు అన్నారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో పలు సంఘాల నాయకులతో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాత పద్ధతిలోనే పింఛన్లను కొనసాగించాలని కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సిపిఎస్ రద్దుపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు. లేకుంటే దశలవారీ పోరాటాలు తప్పవని అన్నారు. అనంతరం చీరాల తాలూకా పింఛన్ సాధన సమితి నూతన కార్యవరంలో ఎపిఎన్‌జిఒ నాయకులు నెంబర్‌లుగా అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమితి నాయకులు జి సూరిబాబు, ప్రభాకరరావు, కె వెంకటేశ్వరరెడ్డి, గవిని నాగేశ్వరరావు, అశోక్‌కుమార్, రాంబాబు, సురేష్, కుర్రా శ్రీనివాసరావు, సుభాని పాల్గొన్నారు.

సమన్యాయం ఇదేనా చంద్రన్నా?

యద్దనపూడి : విజయనగరం జిల్లా డెంకాడ మండలం మోదవలస గ్రామంలో దళితులపై దాడి, కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో జరిగిన దాడులపై దళిత నాయకుడు నాగేశ్వరరావు పత్రికా ప్రకటనలో స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దళిత నాయకులను ప్రోత్సహించండి అని ఒకపక్క పిలుపు నిస్తుంటే ఆయన మంత్రి వర్గ సహచరులు, గ్రామ, రాష్ట్ర, జిల్లా నాయకులు మాత్రం మరొపక్క దళితుల మీద దాడులు సాంఘీక బహిష్కరణలు చేస్తున్నారు. ఇంత దుర్మార్గం ఎవరు చేయలేదు. దళితులపై అంత శ్రధ ఉంటే వారి మంత్రులు నాయకులు దళితులు పై దాడి చేస్తుంటే వారిపై ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఎఎన్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మైలా చిన్ననాగేశ్వరరావు ప్రశ్నిస్తున్నారు. జన్మభూమి సభలు గ్రామాలలో జరుగుతుండగా దళితులపై జరుగుతుంటే అధికారులు చూస్తూ ఉన్నారా? ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలుదాడులకు కారణమై వారి తక్షణమే చర్య తీసుకొని బాధితులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు


మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

యద్దనపూడి : అన్ని గ్రామాల అభివృదే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని పూనూరు గ్రామంలో శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన మఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, ఉపకార వేతనాల మంజూరు పత్రాలు, చంద్రన్న బీమా ఉండి చనిపోయిన వారు నామినీలకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు.కార్యక్రమంలో జన్మభూమి కమీటి అధికారులు పాల్గొన్నారు. .

ప్రజాశక్తి-కారంచేడు

పేద ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాన్ని అర్హత కల్గిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపిపి మాదాసు మరియమ్మ అన్నారు. శనివారం మండలంలోని నాయుడువారిపాలెంలో గ్రామాల్లో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో నిర్వహించారు.. గ్రీవెన్స్‌లో మొత్తం 5 అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఒ ఎన్ ఉమ తెలిపారు.

చీరాల : పట్టణ పరిధిలో జన్మభూమి-మాఊరు 5వ విడత కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో 16 నుండి 18 వార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో జన్మభూమి అధికారులతో మున్సిపల్ చైర్‌పర్సన్ మోదడుగు రమేష్‌బాబు, జన్మభూమి టౌన్ కమిటీ సభ్యులైన గుద్దంటి సత్యనారయణ, జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ పి శ్రీనివాసరావు పాల్గొన్నారు. 16వ వార్డులో 136 అర్జీలు, 17వ వార్డులో 58 అర్జీలు, 18వ వార్డులో 76 అర్జీలు, మొత్తం 270అర్జీలు వచ్చాయన్నారు.

మార్టూరు రూరల్ : ప్రజాసమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టిందని పర్చూరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి బి చక్రవర్తి అన్నారు. మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34 అర్జీలు రాగ 17 వృద్ధాప్య పింఛన్లు, 8 వితంతు పింఛన్లు, 9 రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

దక్షిణ భారత స్థాయికి ప్రాజెక్టులు ఎంపిక

పర్చూరు : స్థానిక మండలంలోని చెరుకూరు జడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మీర్జాన్ తయారు చేసిన 'రివర్స్ క్లీనింగ్ బోట్' దక్షిణ భారత స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయిందని హెచ్‌ఎం ఎంవి సుబ్బారావు పేర్కొన్నారు. ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతిని ఎంఎస్ మీర్జాన్ టిడిపి మంత్రి డాక్టర్ పి. నారాయణ చేతులమీదుగా అందుకున్నారని తెలిపారు. నదులు, సముద్రం, సరస్సుల్లో, వ్యర్థపదార్థాలును తొలగించే బోట్‌ను మీర్జాన్ తయారు చేశారన్నారు. బోటు పనిచేసే విధానం న్యాయనిర్ణేతలకు వివరించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 8 నుండి 12వరకు హైదరాబాద్‌లో జరగనున్న దేశస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.


మీర్జాన్‌కు బహుమతి ప్రదానం చేస్తున్న నారాయణ

ఇంకొల్లు : రాష్ట్ర విద్యాశాఖ నెల్లూరులో ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఈదుమూడి కెకెసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పి మనోజ్ ఉత్తమ ప్రదర్శనగా ఎంపికయ్యాడు. వనరుల నిర్వహణలో మల్టీపర్పస్ అగ్రికల్చర్ మిషన్ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.స్వర్ణలత, మనోజ్ రాష్ట్ర పురపాలకశాఖా మంత్రి పి నారాయణ చేతుల మీదుగా మెమోంటో, ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు. ఈనెల 8 నుండి సికింద్రాబాదులో జరగనున్న దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో వీరు పాల్గొననున్నారు.

మార్టూరు రూరల్ : మండలంలోని ఇసుక దర్శి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రెండు ప్రాజెక్టులు గత శుక్రవారం నెల్లూరు సెయింట్ జోన్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముగిసిన రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని దక్షిణభారత దేశస్థాయి ప్రదర్శనకు ఎంపికైనాయని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కరిముల్లా తెలిపారు. ఇసుక దర్శిలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సైన్సు ఉపాధ్యాయుడు నూకతోటి నాగేశ్వరరావు, తమ విద్యార్థి పి కిషోర్‌లు రూపొందించిన ఈ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచి శుక్రవారం సాయంత్రం నెల్లూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారాయణ చేతుల మీదగా బహుమతులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఉచిత న్యాయసేవ

చీరాల రూరల్ : ఉచిత న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కృష్ణన్‌కుట్టి అన్నారు. శనివారం స్థానిక కోర్టు హాలులో న్యాయవిజ్ఞాన సదస్సులోపాల్గొని మాట్లాడారు. పేదలకు, లక్ష లోపు ఆదాయం ఉన్న వారికి ఉచిత న్యాయసేవలు అందుబాటులో ఉన్నందున ఈ సేవలను సద్వినియోగం చేసుకుని కేసులును పరిష్కరించుకోవాలని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుల్లయ్య, జాయింట్ సెక్రటరీ కొప్పుల వాసుబాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

11లోపు లబ్ధిదారుల గ్రౌండింగ్ పూర్తికి ఆదేశం

చీరాల రూరల్ : ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ యాక్షన్ ప్లాన్ కింద లబ్దిదారులకు యూనిట్లు గ్రౌండింగ్ ఈనెల 11లోపు పూర్తవ్వాలని బ్యాంకర్లు, ఇతర అధికారులకు నియోజకవర్గ సమన్వయ అధికారి ఎంఎస్ మురళీ అధికారులను సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ భాస్కరరావు, చీరాల మండల ప్రత్యేకాధికారి ఎడి అగ్రికల్చర్ రాజకుమారి,పాల్గొన్నారు

అక్రమ అరెస్టుకు ఎంఆర్‌పిఎస్ ఖండన

ప్రజాశక్తి-చీరాల రూరల్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని ప్రజాసంఘాల నాయకులు, అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. చీరాల డ్రైనేజీ అతిధి గృహంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తున్న కృష్ణమాదిగను అరెస్టు చేయడం దారుణమన్నారు. కెసిఆర్, చంద్రబాబు ప్రజాఉద్యమాలను అణచివేసే ధోరణిలో ఉన్నారని అన్నారు.బలహీనవర్గాల సమాఖ్య అధ్యక్షులు గోసాల ఆశీర్వాదం, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు మోహన్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మీనరసయ్య, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పిడతల అభిషేక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రవికుమార్, లక్ష్మీప్రసాద్, పియుసిఎల్ నాయకులు దుడ్డు విజయ్‌సుందర్, దళిత, గిరిజన ఫ్రంట్ నాయకులు పులిపాటి రాజు, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, కెఎన్‌పిఎస్ నాయకులు గుమ్మడి రమేష్, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుమ్మడి ఏసురత్నం, బాబు, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బెజ్జం విజయ్‌కుమార్, ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రహీమ్‌భాషా, నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు చుండూరి రమేష్, కె మనోహర్, దుడ్డు ప్రసాద్, గవిని మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ అఖిలపక్ష నాయకులు

భాషా, సంస్కృతులు వేరైనా...కళలు సజీవం

రోటరీక్లబ్ బాలోత్సవాలకు సహకారం
జంగ్ షావో మింగ్, చైనా గ్రానైట్ వ్యాపారి



చైనా దేశం నుంచి గ్రానైట్ కొనుగోలు కోసం వచ్చే జంగ్‌షావోమింగ్ తెలుగు భాషా, సంస్కృతిపై మక్కువ చూపుతున్నాడు. అంతే కాదు చీమకుర్తి రోటరీక్లబ్ చేపట్టే కార్యక్రమాల నిర్వహణకు తన వంతు ఆర్థిక సాయం అందించి అందరి ప్రశంసలు పొందుతున్నాడు.

ప్రజాశక్తి-చీమకుర్తి

భాషలు, సంస్కృతులు వేరైనా కళలు సజీవమని, వాటికి తారతమ్యాలు ఉండవనీ, వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరీపై ఉందని చైనా గ్రానైట్ వ్యాపారి జంగ్‌షావోమింగ్ పేర్కొంటున్నారు. కళలలకు ఎల్లలు లేవనీ, ఖండాతరాలు దాటినా కళ కళగానే వికసిస్తుందన్నారు. ప్రతి ఏడాది బాలోత్సవాలకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. రోటరీక్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీ యమన్నారు.



రోటరీ కార్యక్రమాల్లో పాల్గొన్న చైనా బయ్యర్ జంగ్ షావో మింగ్

జంగ్ షావో మింగ్ చైనా గ్రానైట్ వ్యాపారి. ఆయన గ్రానైట్ రాళ్ల కొనుగోలు కోసం చీమకుర్తి ప్రాంతానికి వస్తూ,పోతూఉంటారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్ళుగా స్థానిక రోటరీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్‌తో వ్యాపార రీత్యా సన్నిహితంగా వెలుగుతున్నారు. ఈ క్రమంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్ళుగా చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు చూస్తూ మరింత దగ్గరైయ్యారు. నాలుగేళ్ళుగా రోటరీక్లబ్ నిర్వహిస్తున్న బాలోత్సవాలను తిలకిస్తున్నారు. పలు సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొనడం అలవాటు చేసుకున్నారు. క్లబ్ సభ్యులతోనూ కలివిడిగా మెలుగుతుండేవారు. ఇంగ్లీషులో మాట్లాతున్నా తెలుగు మాటలను ఉచ్చరిస్తూ కలిసిపోయేవారు. ఈ నేపథ్యంలో ఓ అడుగు ముందుకేశారు. ఈనెల 11 నుంచి 13 వరకు జరిగే రోటరీక్లబ్ బాలోత్సవాలు-2018కి తనవంతు సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. బాలోత్సవాలకు వితరణ అందజేసి తన మమ కారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘుకిరణ్, అధ్యక్ష కార్యదర్శులు శిద్దా సురేష్‌బాబు, ముప్పూరి చలమయ్య జంగ్ షావోమింగ్‌ను అభినందించారు. ఆయన కళాతృష్ణను కొనియాడారు. చైనా దేశస్తుడైనా భారతీయుల ఎడల, కళల ఎడల ఆయన చూపుతున్న మక్కువ అభినందించదగినదన్నారు.జంగ్ షావో మింగ్ చీమకుర్తికి అప్పుడప్పుడు వస్తున్నా.. అతని సహాయకుడు టిడ్డీని చీమకుర్తిలోనే ఉంచారు. టిడ్డీ స్థానిక క్వారీలలో గ్రానైట్ మెటీరియల్‌కు మార్కింగ్ చేస్తూ ఉంటాడు. టిడ్డీ కూడా స్థానిక రోటరీక్లబ్ సభ్యులతో కలిసి పోయాడు. క్లబ్ కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా చైనా వర్తకులను అభినందించక తప్పదు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో 'ప్రకాశం' మెరుపులు

ప్రజాశక్తి-ఒంగోలు ఎడ్యుకేషన్

జనవరి 3,4,5 తేదీల్లో నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలల గణిత,పర్యావరణ ప్రదర్శనలో ప్రకాశం జిల్లా విద్యార్థులు,ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రదర్శనలతో జాతీయ స్థాయిలో తొమ్మిది బహుమతులు సాధించినట్లు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ పోటీలకు 13 జిల్లాల నుంచి 234 ప్రాజెక్టులు ప్రదరించినట్లు తెలిపారు. ప్రకాశం నుంచి జిల్లా నుంచి ప్రదర్శించిన 18 ప్రాజెక్టుల ప్రదర్శలో 9 జాతీయ పోటీలకు ఎంపిక అయ్యాయి. ఈనెల 8 నుంచి 11 వరకు సికింరదాబాద్‌లోని సెయింట్‌పాట్రిక్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో ఈ ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా డిఇఒ సుబ్బారావు ,డివైఇఒలు దయానందం, సుజాత,సుబ్బరత్నమ్మ, కాశీ ఈశ్వరరావు,సైన్స్ అధికారి శ్రీనివాసరెడ్డి విజేతలను శనివారం అభినందించారు.

విజేతల వీరు...

'ఆరోగ్యం-స్వస్థత' ఉపఅంశంపై స్థానిక శివానీ హైస్కూల్ విద్యార్థి యు. వెంకటసాయి (మోడల్-నాచురల్‌వాటర్‌ఫిల్టర్), కొనగానివారిపాలెం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి టి.జయకృష్ణ(స్వయం శుభ్రమూత్రశాల),వనరుల యాజమాన్యం ఉప అంశంలో ఈదుమాడి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి పిమనోజ్(బహుళప్రయోజనాల వ్యవసాయయంత్రం),వేములకోట జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ఎం.యోగి, డి.గోపి(టర్బోపాట్), వ్యర్థాలు-నీటి నిర్వహణ ఉప అంశంలో ఉ పా ధ్యా య ు ం డ ు ఎంఎస్‌మీర్‌జాన్ (రివర్‌క్తీనర్‌షిప్), రవాణా సమాచార వ్యవస్థల అంశంలో కామేపల్లి హైస్కూల్ విద్యార్థి గోపికా ప్రియ(ఆల్కహాల్ డిటెక్టర్ వెహికిల్),ఉపాధ్యాయుల విభాగంలో ఇసుకదర్శి జెడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయుడు (రిగ్గింగ్‌లెస్ ఓటింగ్ మిషన్),డిజిటల్ సాంకేతిక అంశంలో ఇసుదర్శి హైస్కూల్ విద్యార్థి పి.కిషోర్(ప్రొటెక్షన్‌ఆఫ్ వెహికిల్స్) గణిత నమూనాల అంశంలో మేదరమెట్ల జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి జె క్రాంతికుమార్ ప్రదర్శించిన ప్రాజెక్టులకు అవార్డులు దక్కాయి.

www.prajasakti.com
ప్రకాశం
ఆదివారం 7
జనవరి 2018

ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన రంగోళి ముగ్గుల పోటీల్లో 50 మంది ఇంజినీరింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో గాలి పటాలు ఎగుర వేశారు. భోగి మంటలు వేసి పొంగళి పెట్టారు. అనంతరం సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత దోర్నాల వరలక్ష్మిని ఆ కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, కళాశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఇడి ప్రిన్సిపల్ యక్కలి రామ కోటేశ్వరరావు, బి.సురేష్‌బాబు, ఎస్.ఫణిభూషణరావు, చైతన్య ఫార్మసీ ఇన్‌ఛార్జి గీత, టీచింగ్, నాన్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు



పొంగలి తయారీలో విద్యార్థినులు



వరలక్ష్మికి సన్మానం



భోగి మంట వేస్తున్న విద్యార్థులు

పల్లె బుడతలు ... ప్రతిభలో మెరుపులు

దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన 'టర్బోపాట్'

పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపిస్తున్నారు పల్లె విద్యార్థులు. తాము ఎంచుకున్న రంగం ఏదైనా ఆసక్తి కనబరుస్తున్నారు. రాకెట్టులా దూసుకెళుతున్నారు. ఇటీవల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలం వేములకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.గోపి, యు.శివశంకర్, ఎం.దుర్గా నాగార్జునరెడ్డి ఆ పాఠశాలకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సైన్స్ ఉపాధ్యాయుడు తంగిరాల నాగజగన్నాథ్ నేతృత్వంలో పలు ప్రయోగాలలో సక్సెస్ అవుతున్నారు. ఇటీవల టర్బోపాట్ (రెండు నిముషాలలో అన్నం తయారు చేయు పాత్ర) అనే ప్రాజెక్టును రూపొందించారు. జనవరి 3 నుంచి 5 వరకు నెల్లూరులో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో టర్బోపాట్ ప్రాజెక్టును ప్రదర్శించారు. న్యాయనిర్ణేతలు ఈ ప్రాజెక్టును ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికచేశారు. సైన్స్ ఫెయిర్ ముగింపు వేడుకల్లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌కు అర్హతను సాధించిన పాఠశాల విద్యార్థులకు, గైడ్ టీచర్ జగన్నాథ్‌కు బహుమతి అందజేశారు. టర్బోపాట్ ప్రాజెక్టు దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైంది. ఈ నెల 8 నుంచి 12 వరకు జాతీయ స్థాయిలో దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ తెలంగాణా రాష్ట్రంలోని సికింద్రాబాద్‌లో నిర్వహిస్తున్నారు. అక్కడ టర్బోపాట్ ప్రాజెక్టును ప్రదర్శించ నున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో సైన్సు ఉపాధ్యాయుడు జగన్నాథ్, ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.తిరుపతిరెడ్డి, స్టాఫ్ సెక్రటరీ ఎ.శ్యాంసుభాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.



బహుమతి అందజేస్తున్న మంత్రి నారాయణ (ఫైల్)

సిపిఎం ఆధ్వర్యంలో బైకు ర్యాలీలు

ఈనెల 8,9,10 తేదీల్లో కనిగిరిలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ముండ్లమూరు, యర్రగొండపాలెం గ్రామాల్లో శనివారం బైకు ర్యాలీ నిర్వహించారు.



ముండ్లమూరులో..



యర్రగొండపాలెంలో....

గిరిజనుల్లో
స్ఫూర్తి నింపిన కూలీ పోరాటం

అసలే గిరిజనులు. చదువులు లేనివారు. చమటోడ్చి కష్టపడటమే తెలిసినవారు. దాన్ని అలుసుగా తీసుకున్నారు కొందరు పెత్తందార్లు. బారెడు పని చేయించుకుని బెత్తెడు కూలితో సరిపెట్టారు. ప్రశ్నిస్తే ఉన్న పని కూడా దక్కదని గిరిజనులు దుఃఖాన్ని దిగమింగారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు చెప్పారు. ఆ సంఘం చొరవతో గిరిజనులు దశల వారిగా పోరాటానికి దిగారు. చివరకు పెత్తందార్ల మెడలు వంచి ఆ పోరాటంలో విజయం సాధించారు. 2016లో జరిగిన ఈ పోరాట విశేషాలిలా...



మాట్లాడుతున్న జివిబి.కుమార్(ఫైల్)

కూలి పెంపులో వ్యవసాయ కార్మిక సంఘం చొరవతో విజయం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో పండ్ల తోటలు అధికంగా ఉన్నాయి. సపోటా , మామిడి కాయలు కోసే కూలీలకు కనీస వేతనం ఇవ్వడం లేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బండ చాకిరి చేయించుకుని వారికి కనీసం కుటుంబం జరిగేంత కూడా కూలీ ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేశారు. దీంతో గిరిజనులు వ్యవసాయ కార్మిక సంఘానికీ విన్నవించుకున్నారు. చొరవ తీసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం పండ్ల తోటలు కాయ కోత కోసే కూలీలను ఏకం చేసింది. వారితో పాటు చెట్ల పాదులు చేసే వారితో కూడా సమావేశమైంది. ఫలితంగా కనీస వేతనాల కోసం గిరిజనులు కదిలారు. అప్పటికే అధిక వడ్డీలు అప్పులు తెచ్చుకుని ఆ వడ్డీలు కట్టలేక వచ్చిన కూలీ డబ్బులు చాలక కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్న కాయకోత కూలీలు, చెట్ల వద్ద పాదులు చేసే కూలీలను కదిలించింది. ఆ సమయంలో మగవారికి రూ.200, ఆడవాళ్ళకు రూ.150 కూలీ ఇస్తూ వచ్చారు. ఓ వైపు కరువు, అధిక ధరలు ఉన్న వేళ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కందుకూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జివిబి.కుమార్, పోట్లూరి రవి ఆధ్వర్యంలో కరపత్రాలు వేసి కూలీ తక్కువ ఉందని గిరిజన సంఘాల్లో ప్రచారం నిర్వహించారు. 20 మందిని కలుపుకుని గ్రామాల్లో తిరిగారు. కూలీ పెంపుకోసం గిరిజనులు అందరూ ఐక్యం కావాలని కదిలారు. కరేడు ధర్మారెడ్డి సంఘంలో మొదటి సారిగా జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు హాజరై కనీస వేతన చట్టం ప్రకారం క్లస్టర్ -3 జోన్ లో ఉన్న ఈ గ్రామాల్లో రూ.320 కూలీ రావాలని డిమాండ్ చేశారు. అదే స్ఫూర్తితో తహశీల్దారు కార్యాలయం వద్ద కూలీలు భారీ ధర్నాకు శ్రీకారం చుట్టారు. సపోటా కాయకోత కూలీలు అందరూ అప్పటి తహశీల్దారు బత్తుల గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతులతో చర్చించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారం రోజుల పాటు గిరిజనులు సపోటా కోతకు వెళ్ళకుండా సమ్మె చేశారు. స్పందించిన తహశీల్దారు గంగాధర్ కూలీలను పిలిపించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కూడా కూలీలను పిలిపించి చర్చలు జరిపారు. దీంతో మగవారికి రూ.250, ఆడవారికి రూ.200, పాదులు తీసే వారికి రూ.250 నుంచి రూ.350 పెంచేందుకు రైతులు అంగీకరించారు. ఈ పోరాటంలో కంకణాల ఆంజనేయులు, జివిబి.కుమార్, కొమరగిరి వెంకటేశ్వర్లు, పోట్లూరి రవి, పొన్నం రామలక్ష్మమ్మ చురుకైన పాత్ర పోషించారు. తమకు కూలీ పెంచేందుకు సహకరించిన వ్యవసాయ కార్మిక సంఘానికి కూలీలు అండగా ఉన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న కంకణాల (ఫైల్)



గిరిజనులతో మాట్లాడుతున్న కుమార్

కష్టజీవుల ఆశాజ్యోతి గురుస్వామిరెడ్డి

విద్యార్థిదశలోనే జైలు జీవితం గడిపిన రైతు బంధువు



గురుస్వామిరెడ్డి (ఫైల్)



ప్రజాశక్తి-పిసిపల్లి

క్విట్ ఇండియా ఉద్యమం నుంచి కమ్యూనిస్టుల ఉద్యమం లోకి వచ్చిన విద్యార్థి నాయకులు కోటపాటి గురుస్వామి ంరెడ్డి. విద్యార్థి దశలోనే జైలు జీవితం గడిపి రైతు బంద్ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రజల అభిమానాలు చూర గోన్నా రాయన. హనుమంతునిపాడు మండలం దొడ్డిచింతల గ్రామంలో 1922లో అచ్చమ్మ వెంకటరెడ్డి దంపతులకు ఆయన జన్మించారు. కనిగిరిలో ఎస్ఎస్ఎల్‌సి చదివారు. 1942లో చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. మొట్టమొదట కనిగిరి శాఖ సభ్యులుగా చేరారు. 1947 నెల్లూరు జిల్లా యువజన సంఘానికి అధ్యక్షునిగా పనిచేశారు. రైతు బంద్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను సమీకరిస్తూ 50 మైళ్ళు నడిచారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం అప్పటి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజగోపాల్ చారీకి వినతి పత్రం అందించేందుకు కమ్యూనిస్టు తరుపున వెళ్లినవారిలో ఆయన ఒకరు. 1948 నుంచి 51 వరకు రహస్య జీవితం గడిపారు. కర్నూల్‌ను రాజ ధాని చేయాలని రైతు కూలీలతో ఉద్యమం నడిపి ఆరు నెలలు జైలు జీవితం గడిపారు. 1960 నుంచి 64 వరకు ఉత్తర నెల్లూర్ల జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1962లో కమ్యూనిస్టు తరుపున కనిగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. నీటి సౌకర్యం లేని కనిగిరి ప్రాంతంలో చెరువులు నిర్మాణం కోసం నిధులు తీసుకొచ్చారు. హాజీపురం - గుడిపాటిపల్లి రోడ్ ఆయన హాయాంలోనే రూపుదిద్దుకుంది. నందికొండ ప్రాజెక్టు, సాగర్ జలాలు కోసం, జమీందారి వ్యతిరేక విధానాలలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమం కోసం కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు పదవి కాలం ముగియకుండా ఎమ్మెల్యే పదవికి 1966లో రాజీనామా చేశారు. పార్టీ చీలిక సమయంలో యలమందారెడ్డి అనుచరులుగా సిపిఐ వైపు వెళ్లారు. కనిగిరి తాలూకా ప్రకాశం జిల్లాలో సిపిఐ నాయకునిగా అనేక పోరాటాలు నిర్వహించారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రాధాన్యతను గుర్తించి నిర్మాణం కోసం చేపట్టిన ఉద్యమాల్లో కోటపాటి కృషి ఎక్కువగా ఉంది. 1984లో పార్టీ తరుపున రష్యా వెళ్లి వచ్చారు. ఆయన భార్య హనుమాయమ్మ 2011 డిసెంబర్ 5న కనిగిరిలో చనిపోయారు.

ఆత్మహత్యాయత్నానికి కారకుడైన

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-ఉలవపాడు

ఆత్మహత్యకు యత్నానికి పాల్పడడానికి కారణమైన ఉలవపాడు ఎస్ఐ పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉలవపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద బంధువులు, గ్రామస్తులు శనివారం ధర్నా చేపట్టారు. మన్నేటికోటకు చెందిన ఆటోఫైనాన్స్ నడిపే బుర్రా ప్రభాకర్‌ను ఎస్ఐ కొట్టి అవమానించడంతో మనస్తాపం చెంది శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానానికి పాల్పడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సంఘటన తెలుసుకున్న మన్నేటికోట గ్రామానికి చెందిన బంధువులు, గ్రామస్తులు రోడ్డుపై భైటాయించి ధర్నా నిర్వహించారు. వాహన రాకపోకలను నిలిపివేశారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు సిఐ నరసింహారావు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ధర్నా నిర్వహిస్తున్న వారితో మాట్లాడి ఎస్ఐపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విషయం జఠిలం కాకుండా కందుకూరు డిఎస్‌పి ప్రకాశరావు రంగ ప్రవేశం చేసి బంధువులతో, బాధితుడితో మాట్లాడి కందుకూరు రావలసిందిగా తెలిపినట్లు తెలిసింది.



ధర్నా నిర్వహిస్తున్న బుర్రా ప్రభాకర్, బంధువులు



పాఠశాలకు ఆఫీస్ టేబుల్ అందజేస్తున్న దాతలు

పాఠశాలకు టేబుల్ అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కోవూరు రోడ్డులోని స్వర్ణస్వయం కృషి మానసిక వికలాంగుల పాఠశాలకు వేమూరి శ్రీకాంత్ వర్ధంతి సందర్భంగా ఆయన తల్లిదండ్రులు వేమూరి వెంకటేశ్వర్లు, వేమూరి విజయలక్ష్మి శనివారం ఆఫీస్ టేబుల్ పాఠశాలకు అందజేశారు. వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మంచి నీటి సౌకర్యం కల్పించాలని వినతి

కందుకూరు : లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామ ఎస్‌టి కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రాజమోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పెద్దపవని గ్రామంలో నివసిస్తున్న 300 కుటుంబాలు చాలాకాలంగా తాగునీరు, వాడుకనీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నిసార్లు లింగసముద్రం అధికారులకు చెప్పిన ప్రయోజనం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎస్‌టి కాలనీలో బోర్లు చెడిపోయి నీరు రావడం లేదు. బోరు రిపేరు చేయమని అడిగిన సామానులు లేవనే సాకు చెప్పి తప్పించుకుంటున్నారు. మసీదు ఎదురూగా ఉన్న మంచినీటి ట్యాంక్ నుంచి ఎస్‌టి కాలనీకి పైప్‌లైన్ వేసి నీరందించాలని కోరారు. పైప్‌లైన్ వేయడానికి సమయం పడుతుంది కాబట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు.

ప్రీ లిటికేషన్ ద్వారా కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కందుకూరు

ప్రజలు చిన్న సమస్యలకు కోర్టుకు వెళ్లకుండా ముందుగానే ప్రీలిటికేషన్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి ఎస్ఎం.ఫణికుమార్ తెలిపారు. స్థానిక కోర్టు భవనంలో శనివారం ఉదయం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. అన్ని సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.నాగవెంకటలక్ష్మి మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు ఆదాయం కలిగిన వ్యక్తులు, స్త్రీలు, పిల్లలు, ఎస్‌సి, ఎస్‌టి బిసి వర్గాల వారు ఉచితంగా న్యాయవాదులను నియమించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్‌కె.మస్తాన్ వలి, బివి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.షంషుద్దీన్, కక్షిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి మహేంద్రఫణికుమార్

యూనిట్లు గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మున్సిపాలిటీ, మండల పరిధిలో ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ కింద రుణాలకు సబ్సిడీ మంజూరై యూనిట్లు గ్రౌండింగ్ చేయబడని లబ్ధిదారులకు వెంటనే గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓ జి.మల్లికార్జున కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ 2016-17, 2017-18లకు చెందిన లబ్ధిదారులకు యూనిట్లను గ్రౌండింగ్ చేసి ఈనెల 11న జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో చెక్కుల పంపిణీ, యూనిట్ల గ్రౌండింగ్ చేయించే కార్యక్రమం ఎండిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో జరుగుతుందని తెలిపారు. యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేసి 11 నాటికి ఆన్‌లైన్‌లో యూసిలను అప్‌లోడ్ చేయాల్సిందిగా ఆర్‌డిఓ కోరారు. మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీని వాసన్, జన్మభూమి ప్రత్యేకాధికారులు కె.బ్రహ్మయ్య, బి.రామ చంద్రరావు, నాగమళ్ళే శ్వరరావు, ఎంపిడిఓ జి.హనుమంతరావు, కందుకూరు జెడ్పిటిసి కంచర్ల శ్రీకాంత్ చౌదరి పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-జరుగుమల్లి

జనవరి 8న సికిందరాబాద్‌లో జరగనున్న దక్షిణ భారత సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడానికి కామేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని నాగినేని గోపి ప్రియ తయరు చేసిన ఆల్కాహాల్ డిటెక్టర్ ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటపాటి నారాయణ తెలిపారు. గోపీప్రియను, ప్రయోగమార్గదర్శక ఉపాధ్యాయులు ఎం.కోటేశ్వరరావు, కె.ఆదాంలను గ్రామ సర్పంచి ఏలూరి రాంబాబు అభినందించారు. అభినందించిన వారిలో ఎస్ఎంసి చైర్మన్ డి.శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

పట్టా భూములను శ్మశానంగా మార్చే ప్రయత్నాలు

జెసి నాగలక్ష్మికి దళితులు వినతి

ప్రజాశక్తి-టంగుటూరు

పోరంబోకు భూముల పేరుతో దళితులకు ఇచ్చిన పట్టా భూములను బలవంతంగా లాక్కుని శ్మశానంగా మార్చాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని, తమ భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మికి పట్టాభూముల హక్కుదారులు, దళితులు శనివారం ఒంగోలులో కలిసి వివరించారు. మండలంలోని కొణిజేడు గ్రామంలో దళితులకు చెందిన సర్వే నెం.131, 143, 144, 160 నెంబర్లలో తొమ్మిది ఎకరాల భూమి నల్లవాగు పక్కన పోరంబోకు భూమి ఉందన్నారు.

1971లో దాసరి వెంకటస్వామి దాసరి యలమందన, దాసరి రంగయ్య, బత్తుల భూషయ్య, బత్తుల సుబ్బయ్య, బత్తుల అపరాత్రికి రెండు ఎకరాల పోరంబోకు భూములు పట్టా భూములుగా మార్చి ఇచ్చారన్నారు. సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూముల్లో రాత్రికి రాత్రే రెవెన్యూ అధికారులు పెత్తందారులు చెప్పిన మాటలు విని తమ భూముల్లో హద్దు రాళ్లు వేశారని జెసికి వివరించారు. నోటీసులు ఇవ్వకుండా ఎటువంటి సమాచారం లేకుండా దళిత భూముల్లో హద్దు రాళ్లు ఏవిధంగా వేస్తారని దళిత పరిరక్షణ కమిటీ అధ్యక్షులు నీలం నాగేంద్ర జెసిని ప్రశ్నించారు. గ్రామంలో నల్లవాగుపై సుమారు 100మంది రైతులు ఎస్టీ, కమ్మ, ఎస్టీ, మాల, బిసిలు, ఇతర కులాల వారు పోరంబోకు భూమి సాగు చేసుకుంటున్నారు.

గతంలో ఈ భూమిని ప్రభుత్వమే సాగుచేసుకోమని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. జెసి స్పందించి న్యాయం చేస్తామని దళితులకు హామీ ఇచ్చారు. జెసిని కలిసిన వారిలో దాసరి నారయ్య, దాసరి మోహన్, దాసరి కోటేశ్వరరావు, దాసరి ధనుంజయ్య, బత్తుల సుబ్బారావు, బత్తుల సీతారామయ్య, బత్తుల కొండయ్య ఉన్నారు.

విశాలమైన ప్రజా ఉద్యోమంతో జిల్లా అభివృద్ధి సాధించగలం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన విషయాలపై ప్రజాప్రతినిధులు చర్చించే పరిస్థితులలో లేరు. ప్రతిపక్ష వైసిపి, టిడిపి వైఫల్యాలపై స్పందించడమే గాని దీటుగా ప్రజలను కదిలించి ఉద్యమాలు చేసే పరిస్థితి లేదు. జిల్లా అభివృద్ధికి అడ్డం రాజకీయ గ్రహణం. వామపక్ష పార్టీలు ప్రత్యేకించి సిపిఎం తమ శక్తి మేరకు జిల్లాలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. ఉద్యమిస్తోంది. కొన్ని ఘటనలలో ప్రభుత్వాలపై వత్తిడి పెంచి ఫలితాలు సాధిస్తున్నాం.

మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం చేపట్టిన ప్రధాన ఉద్యమాలు

జిల్లాలో ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని ఉద్యమాన్ని నడిపాం. ప్రభుత్వం పూర్తిగా స్పందించలేదు. ప్రాజెక్ట్ ఉద్యమం భవిష్యత్‌లోను కొనసాగుతుంది. వెనుకబడిన జిల్లాగా గుర్తించి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఉద్యమాన్ని నడిపాం. వెనుకబాటుపై జిల్లా పరిషత్ సమావేశంలో తీర్మానం చేయించేంత వరకు ఉద్యమించాం. అసెంబ్లీలో తీర్మానం చేయకుండా, కేంద్రంపై వత్తిడి పెంకుండా టిడిపి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. వెలుగొండ నిర్వాసితుల సమస్యలపై పెద్ద పోరాటం నడిచింది. పది సార్లు బంద్‌లు, ధర్నాలు, ముట్టడిలు, ప్రతిఘటనలు చేశాం. పర్యవసానంగా ప్రభుత్వం స్పందించాల్సి వచ్చింది. కొన్ని సమస్యలను పరిష్కరించాల్సిన పరిస్థితి వచ్చింది. ఆమోదించిన డిమాండ్స్‌ను ప్రజలకు చేరవయ్యేందుకు ఉద్యమం కొనసాగిస్తాం. దేవరపల్లి భూపోరాటం మూడు నెలల పాటు సుదీర్ఘంగా జరిగింది. దళితుల సాగుభూమిని ప్రభుత్వం ఆక్రమించుకోవడంపై ఈ ఉద్యమం జరిగింది. 33 రకాల పోరాటాలు జరిగాయి. ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను కలుపుకొని ఐక్యపోరాటం నడిపాం. ప్రభుత్వం దిగివచ్చి తవ్విన భూములను పూడ్చి దళితులకు భూమిని అప్పగించే వరకు ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమం జిల్లా వ్యాప్తంగా ప్రభావం చూపింది. దళితుల భూముల అక్రమణలు ఆపించగలిగాం. దొనకొండ, నిమ్జ్, ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాటం చేశాం. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని రైతు, వ్యవసాయ కార్మికులకు అండగా అనేక దశల్లో పోరాటం నిర్వహించాం. పోరాటాల ఫలితంగా ప్రస్తుతానికి భూసేకరణ ఆగింది. ఇంకా కార్మిక, రైతు, విద్యార్థి సమస్యలపై, వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఫలితాలు అందేవరకు పోరాడాం. స్థానిక సమస్యలపై పోరాడాం. ప్రజలకు ఉపశమనం కలిగించాం. అగ్రిగోల్డ్, అక్షయ్‌గోల్డ్ బాధితులకు అండగా నిలిచాం.

కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలకు ఉన్న ప్రాధాన్యత ఏమిటి?

గత మూడున్నర సంవత్సరాల కాలంలో జిల్లాలో వెంటాడుతున్న కరువు, వ్యవసాయ సంక్షోభం, ఫ్లోరైడ్, వలసలు పెరుగుతున్నాయి. అధికార పార్టీ రాజకీయ అవసరాల కోసం తప్ప జిల్లా ప్రజల అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా లేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 8,9,10 తేదీలలో కనిగిరిలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలలో ప్రజా సమస్యల్లో 22 అంశాలపై చర్చించబోతున్నాం. అన్నింట్లో వెనుకబడిన జిల్లా ప్రజలకు ఉపయోగపడేలా మహాసభలు వేదికగా మారుతున్నాయి. స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య కార్యాచరణ ద్వారా జిల్లా అభివృద్ధిలో మన కోటా రాబట్టేందుకు కృషి చేసేందుకు మహాసభలు వేదిక కానున్నాయి. కమ్యూనిస్టుల ఉద్యమ వారసత్వం కలిగిన కనిగిరిలో మహాసభలు జరగతుండటం కూడా ప్రాధాన్యత కలిగి ఉంది. ప్రభుత్వ సంస్కరణల వేగాన్ని నియంత్రించి విధానాల మార్పు కోసం మహాసభ వేదిక కాబోతుంది.

టిడిపి ఇచ్చిన హామీల అమలకు భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతోంది?

టిడిపి ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలులో విఫలమైంది. కాబట్టే ప్రజలకు టిడిపి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. వీటిపై మహాసభలలో తీర్మానాలు చేస్తాం. వీటి అమలకు విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం. తద్వారానే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తాం. విశాలమైన ఉద్యమానికి కార్యాచరణను మహాసభలలో రూపొందిస్తాం.

కమ్యూనిస్టులు అభివృద్ధి నిరోధకులు అని ప్రభుత్వం వాదిస్తోంది కదా..?

ప్రభుత్వం దృష్టిలో అభివృద్ధి అంటే కొద్ది మంది కోటీశ్వరులను మరింత కోటీశ్వరులుగా మార్చడమే ప్రజల అభివృద్ధి . కాని కమ్యూనిస్టులు అభివృద్ధి అది కాదు. 80 శాతంగా ఉన్న ప్రజల అభివృద్ధి కోసం కమ్యూనిస్టులు పనిచేస్తున్నారు. అభివృద్ధి విషయంలో కమ్యూనిస్టుల దృక్ఫథానికీ, ప్రభుత్వ దృక్ఫథానికీ ఈ తేడా ఉంది. ఉద్యోగ, కార్మిక, ఇతర రంగాల ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలని కమ్యూనిస్టులు కోరుకుంటారు. కాని ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ప్రజల సంపదను దోచుకుంటోంది. పేదవాడిని మరింత పేదవాడిగా మారుస్తోంది. వాస్తవంగా అభివృద్ధి నిరోధకులు ముందుంది టిడిపినే.

జిల్లా ప్రజలకు మీరు ఇచ్చే సందేశం

జిల్లా అభివృద్ధిపై టిడిపి ప్రభుత్వం కపట ప్రేమను వలకబోస్తూ ప్రజలను మోసం చేస్తోంది. ప్రభుత్వ వ్యూహంలో భాగంగానే అమరావతి, పోలవరానికి ఈ జిల్లా వనరులను ఖర్చు చేస్తోంది. జిల్లా అభివృద్ధికి కాదనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఈ వాస్తవాలను గ్రహించి ప్రజలు ఉద్యమాలను బలోపేతం చేయాలి. వారి కోసం పోరాడే సిపిఎంను, కమ్యూనిస్టులను బలపరచాలని కోరుతన్నాం.

'ఘాటు'కం!

(మొదటిపేజీ తరువాయి)

మిర్చి పంట పండించేందుకు ఖర్చు మోపెడైంది. ఎకరాకు రూ. 77 వేలు పైబడి రైతులు ఖర్చు పెట్టారు. దుక్కి దున్నకానికి రూ. 10 వేలు, 3 ట్రాక్టర్ల పశువుల ఎరువుకు రూ.10వేలు, నారు (12 వేల మొక్కలు) రూ. 12 వేలు, నాటుకూలి రూ. 5 వేలు, బలం ఎరువుకి రూ. 15 వేలు, పిచికారీ మందులకు రూ. 15 వేలు, అంతర సేద్యం కలుపు కూలీలకు రూ.10 వేలు చొప్పు ఖర్చు చేశారు. పంటపై ఆశ చావక పురుగును ఎదుర్కొవడానికి అనేకమంది రైతులు పంటపై క్రిమిసంహారక మందులు పిచికారీ చేస్తూనే ఉన్నారు.

ఇటువంటి గతంలో చూడలేదు

గత 20 సంవత్సరాల కాలంలో ఇటువంటి తెగులు చూడలేదు. మిపర తోటను ఆశాంతం నాశనం చేసి పెట్టింది. రూ.1.20 లక్ష ఖర్చు పెట్టి రెండెకరాల్లో మిర్చి వేశాను. పంట చేతికి వచ్చే సమయంలో వైరస్ తెగులు సోకింది. చేసేదిలేక పంటను పూర్తిగా తగలపెట్టాల్సి వచ్చింది. వ్యవసాయంపై ఆశ చావక మరో రెండెకరాల్లో మిర్చి వేశా. ఈ పంటకు కూడా తెగులు సోకింది. ఆ పంటను దున్నేయాలి.

- గాలి బాలిరెడ్డి, మిర్చి రైతు, వీరభద్రాపురం

అప్పుల పాలయ్యాను

రెండెకరాల్లోని మిరప తోట ఏపుగా పెరిగింది. పంట చేతికొచ్చే సమయంలో తెగులు సోకి ఆకులు ముడుచుకొని పోతున్నాయి. పంట రాకపోవడంతో అప్పుల పాలయ్యాను. మిరప తోటను దున్నేసుకొని మరో పంట వేయాలనుకుంటున్నాను. పంట నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రైతులు అధోగతి పాలవుతారు.

- షేక్ ఇస్మాయిల్, మిర్చి రైతు, గురిజేపల్లి

సిపిఎం ర్యాలీని అడ్డుకున్న ఎస్ఐ

- అనుమతి తీసుకోవాలని హెచ్చరిక
- వారించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - దర్శి

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దర్శిలో ఆ పార్టీ స్థానిక నాయకులు శాంతియుతంగా చేపట్టిన ర్యాలీని ఎస్ఐ సుబ్రమణ్యం తన సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. పొదిలి రోడ్డు, కురిచేడు రోడ్డు మీదుగా అద్దంకి రోడ్డుకు చేరుకున్న ర్యాలీ తిరిగి వస్తుండగా ఎస్ఐ అడ్డుకున్నారు. ఎవరి అనుమతితో ర్యాలీ చేపడుతున్నారని హంగామా సృష్టించారు. సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీయబోయారు. స్థానిక సిపిఎం నాయకులు రంగారావుతోపాటు మరికొందరు పోలీసుల తీరును ప్రశ్నించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఉపన్యాసాలు



పోలీసులతో మాట్లాడుతున్న నాయకులు

చేయడంలేదనీ, కార్యక్రమాలు చేపట్టడంలేదనీ, కనీసం నిరసన కూడా చేయలేదనీ, అయినా తమ ర్యాలీని ఎందుకు అడ్డుకుంటున్నారనీ నాయకులు అడిగారు. ఎటువంటి ర్యాలీలైనా పోలీసుల అనుమతి కచ్చింగా ఉండాలనీ ఎస్ఐ తన వాదన కొనసాగించారు. భవిష్యత్తులోనైనా కచ్చితంగా అనుమతి తీసుకోవాల్సిందేనని హెచ్చరించారు.

స్థానిక సుందరయ్య భవనం వద్ద మోటార్ సైకిల్ ర్యాలీని సీనియర్ నాయకులు గోగు వెంకయ్య ప్రారంభించారు. అనంతరం పొదిలి, లంకోజనపల్లి, కురిచేడు, అద్దంకిరోడ్‌లలో ర్యాలీ జరిగింది. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శి ప్రాంతీయ డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు మాటా్లడుతూ సిపిఎం ఆధ్వర్యంలో 8న కనిగిరిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఈ బహిరంగ సభలను పార్టీలకు అతీతంగా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, యోహాన్, రంగనాయకులు, నారాయణ, కోటేశ్వరరావు, కోటిరెడ్డి ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బల్లికురవ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హుల అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్‌కు సూచించారు. నియోజకవర్గానికి ప్రభుత్వం మరో వెయ్యి ఇళ్లు అదనంగా కేటాయించిందని, అర్హులందరూ ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌డిఒ కమ్మ శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రమణారావు, తహశీల్దార్ ఎస్‌వి.సుధాకరరావు, పిఆర్‌ఎఇ మాధవరెడ్డి, ఎంపిపి సారెద్దు పుల్లమ్మ, సర్పంచి అబ్బారెడ్డి బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్ : మండలంలోని మైలవరం, చినకొత్తపల్లి గ్రామాలలో శనివారం జన్మభూమి–మాఊరు కార్యక్రమం జరిగింది. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంరద్భంగా ఎంపిడిఒ హేమాద్రినాయులు మాట్లాడుతూ పలు గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై 39 అర్జీలు వచ్చాయని తెలిపారు. మైలవరం గ్రామంలో కందుకూరు ఇరిగేషన్ ఇఇ



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

విజయ్‌గోపాల్ పాల్గొని మాట్లాడారు. అనంతరం 181 మంది విద్యార్థులకు ఉపకావేతనాలు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.బ్రహ్మయ్య, ఎపిఎం వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎఇ రవిబాబు, ఎఒ రమేష్, మైలవరం గ్రామ సర్పంచి బైరపునేని అంజమ్మ, చినకొత్తపల్లి గ్రామ సర్పంచి అంజమ్మ, ఎంపిటిసి సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అద్దంకి : పట్టణంలోని 3, 10వ వార్డుల్లో జన్మభూమి – మాఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి కమిషనర్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులకు తెల్ల రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొలసనకోట సరోజిని, నర్రా శివపార్వతి, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : విద్యావికాసంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం నిర్వహించిన జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థినులకు ప్రిన్సిపల్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బివి కృష్ణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమి–మాఊరులో విద్యావికాసం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 9, 10వ విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయురాలు జి.శాంతకుమారి శనివారం యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలోని పాతమాగులూరు పంచాయతీ కార్యాలయలో శనివారం జన్మభూమి – మాఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి సన్నెబోయిన ఏడుకొండలు పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా తీసిన నీటి గుంతలకు బిల్లులు రాలేదని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి రాధాకృష్ణ, ఎంపిడిఒ శ్రీనివాసకుమార్, ఎంపిటిసి జిర్రా విజయ్‌బాబు, ఆరోగ్య సిబ్బంది, పశువైద్యులు పాల్గొన్నారు.

పంగులూరు : మండలంలోని కల్లంవారిపాలెం, కొండమంజూలూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి – మాఊరు కార్యక్రమం జరిగింది. కల్లంవారిపాలెం కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ పార్వతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం సర్పంచి భవనం నాగిరెడ్డి, ఉపసర్పంచి మల్లారెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ బ్రహ్మయ్య, ఉప సర్పంచి మల్లారెడ్డి, విద్యుత్ ఎఒ బ్రహ్మాచారి, ఇఒఆర్‌డి రాంబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కొండమంజులూరు ఎంపిడిఒ శ్యాంప్రసాద్, పంచాయతీరాజ్ ఎఇ రామ్‌కుమార్, సర్పంచి చింతల విజయలక్ష్మి పాల్గొన్నారు.

మేదరమెట్ల : మండలంలోని అనమలమూరు, తమ్మవరం గ్రామాల్లో శనివారం జన్మభూమి–మాఊరు కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో తహశీల్దార్ శివనాగిరెడ్డి, ఇఒఆర్‌డి లక్ష్మీకాంత్, ఎపిఎం దేవరాజ్, ఎఒ ప్రసాదరావు, హౌసింగ్ ఎఒ కవిత, పిఆర్‌ఎఇ ప్రసాదరావు, ఎపిఒ గాయత్రి, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఇందిర, దేవసేన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల బైటాయింపు

ప్రజాశక్తి-ముండ్లమూరు

మారెళ్లపాడులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సమస్యలు పరిష్కారించాలని సిపిఎం, సిపిఐ నాయకులు బైటాయించారు. మండలంలోని మారెళ్ల, జమ్ములమడక గ్రామాల్లో సర్పంచులు ఇందిరాబ్రహ్మానందరెడ్డి, చావా అరుణకుమారిబ్రహ్మయ్య అధ్యక్షతన జన్మభూమి–మాఊరు కార్యక్రమం జరిగింది. మారెళ్ల గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఇఒఆర్‌డి చోడామణి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తుండగా మండల సిపిఎం నాయకులు యల్లంపల్లి ఆంజనేయులు ప్రసంగాన్ని అడుడకున్నారు. గ్రామంలో ఆరుగురు ఎస్‌సిలకు రూ.60 వేలు కార్పొరేషన్ రుణాలు మంజూరు అయితే కేవలం బ్యాంకు మేనేజర్ రూ.10 వేలు ఇచ్చారని అధికారులను నిలదీశారు. 75 మంది వృద్ధులకు, వికలాంగులకు, వింతవులకు పింఛన్లు రాలేదని ప్రశ్నించారు. ఎస్‌సిలకు శ్మశాన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ నాయకులు సుంకర అంజిరెడ్డి మాట్లాడుతూ గ్రామానికి రెగ్యులర్ విఆర్‌ఒ లేకపోవడంతో రెవెన్యూ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.



బైటాయించిన సిపిఎం నాయకులు

సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని అధికారుల ముందు బైటాయించారు. స్పందించిన ప్రత్యేకాధికారి మాలకొండారెడ్డి, తహశీల్దార్ గంగాధరరావులు ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఎఇలు హనుమాన్‌బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అశోక్, ఎంపిపి మందలపు వెంకటరావు, ఎంపిటిసి రాఘవరెడ్డి, జెడ్‌పిటిసి కె.నాగరాజు, ఎంపిడిఒ ఎం.వెంకటరెడ్డి, ఎంఇఒ ఇండ్లా శ్రీనివాసరావు, ఏఓ శ్రీధర్, ఎపిఎం ప్రసాద్‌బాబు, ఎపిఒ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



అద్దంకి సినిమాలు

సత్యనారాయణ కళామందిర్	-	ఎంసిఎ
శ్రీరామా టాకీస్	-	2 కంట్రీస్
విఎన్‌ఎస్	-	హలో
మినీ విఎన్‌ఎస్ ఏ/సి	-	ఒక్కక్షణం

దర్శి సినిమాలు

వెంకటేశ్వరులో	-	ఒక్కక్షణం
శివశంకర్‌లో	-	హలో
శ్రీనివాస్‌లో	-	ఎంసిఎ
భాస్కర్‌లో	-	2 కంట్రీస్

దర్శి

పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

ప్రభుత్వ పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బిట్రగుంట సత్యనారాయణ అన్నారు. మండలంలోని బండి వెలిగండ్ల, పొతకమూరు. జముకులదిన్నె గ్రామాలలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ సంగమేశ్వరరెడ్డి అన్నారు. కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు బండి నాగమ్మ, జైనుల్, మాగం సుబ్బారావు, ఎంపిటిసిలు సుబ్బారెడ్డి, నెహేమియా, ఎపిఒ వెంకటరావు, ఎపిఎం మస్తాన్‌రావు, ఎఇలు ప్రసాద్‌రావు, వేణుగోపాల్, రమణ, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి-దర్శి

వాహనదారులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ సుబ్రమణ్యం అన్నారు. అద్దంకి రోడ్డులో శనివారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పకుండా ట్యాక్స్‌లు కట్టాలని లేకపోతే జరిమానాలు విధిస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో పరిశీలన

పజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్‌జెడి శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించారు. తరగతి గదుల్లోని రికార్డులను పరిశీలించి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ ఏడాది ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

అద్దంకి : పేద ప్రజలకు భవ్యా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆసరాగా ఉంటుందని వైద్యశాల నిర్వాహకులు అన్నారు. శింగరకొండ దేవస్థానంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ, కార్యానిర్వాహణ అధికారి, ఎల్ఐసి రామకృష్ణ పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

బల్లికురవ :స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రారం భించారు. పాతమల్లాయపాలెంలో శనివారం ఇంటింటికీ టిడిపి కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిసి రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పావులూరి సత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు మల్లినీడు గోవిందరావు, సర్పంచి ఎ.బాలకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

గ్రౌండింగ్ పూర్తి చేయాలి

బల్లికురవ : ఈనెల 11లోపు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు లోన్లకు సంబంధించిన గ్రౌండింగ్‌ను ఈ నెల 11లోపు పూర్తి చేయాలని ఆర్‌డిఒ కమ్మ శ్రీనివాసరావు ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఒలు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

12 నుండి బ్యాడ్మింటన్ పోటీలు

మేదరమెట్ల : విజన్ ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 12 నుంచి జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటర్(డబుల్స్) పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఎంట్రీ ఫీజు రూ.150 చెల్లించాలన్నారు. వివరాలకు 9849070695, 8978409124, 9885943997 నంబర్లను సంప్రదించాలని కోరారు.

పేదరిక నిర్మూలన ధ్యేయంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కనిగిరి

స్థానిక నగరపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం 8,9,10 వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్ నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా బాండ్లు, స్కాలర్‌షిప్ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనే అధికారులకు అందజేస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మేనేజర్ ఐ.ప్రసాద్, వైస్‌చైర్మన్ వివిఆర్ మనోహర్‌రావు, కౌన్సిలర్లు రాచమళ్ల శ్రీనివాసులరెడ్డి, జిలాని, చింతం శ్రీను, ఫయాజ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని చాకిరాలలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో తహసిల్దార్ కెవి సత్యనారాయణ ప్రజల నుంచి సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖతోపాటు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

హనుమంతునిపాడు : పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెటిందని ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని హనుమంతాపురం, నందనవనం గ్రామాలలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతాపురంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును, అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే కదిరిబాబూరావు ప్రారంభించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఐసిడియస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎంపిపి నంబుల వెంకటేశ్వర్లు, బేరి పుల్లారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, ఉపాధ్యక్షులు మురహరి నరసయ్య, ఎంపిడిఒ కెఎస్ మల్లిఖార్జునరావు, తహశీల్దార్ జి.సావిత్రిదేవి, సర్పంచులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఆకుమళ్ళ బ్రహ్మాచారి పాల్గొన్నారు.

సమస్యలపై అర్జీలు

వెలిగండ్ల : మండలంలోని ఇమ్మడిచెరువు, మోటుపల్లి గ్రామాలలో సర్పంచ్‌లు తోకల బాలగంగయ్య, గాలి తిరుపతిరెడ్డిల అధ్యక్షుతన జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఎంపిపి ముక్కు జయరామిరెడ్డి మాట్లాడుతూ అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు గ్రామసభలో అర్జీలు పెట్టుకోవాలన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ సభ్యులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, గవదగట్ల పెద మాలకొండయ్య, మండల ప్రత్యేక అధికారి త్రిమూర్తి నాయుడు, తహశీల్దార్ ఇ. చంద్రావతి, ఎంపిడిఒ యజ్ఞేశ్వరరావు, ఇఒఆర్‌డి రామమోహన్‌రెడ్డి, ఎఒ జైనులాబ్దిన్, విద్యుత్ ఎఇ జిలాని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ముక్కు పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు చీరలు పంపిణీ

సిఎస్‌పురం : మండలంలోని విభైలు, అంబవరం, రేగులచెలక, ఐయ్యలూరివారిపల్లి గ్రామాలలో శనివారం జన్మభూమి మాఊరు గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి తోడేటి పెద అల్లూరయ్యా అర్హులు అందరికి గ్రామాలలో రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఇంకా అర్హులు ఎవరైన ఉన్నట్లయితే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విభైలు గ్రామంలో సర్పంచి సారె వెంకట సుబ్బయ్య గర్భిణులకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.శ్రీనివాసులు, తహశీల్దార్ వి.పుల్లారావు, డిటి వెంకటేశ్వర్లు, అంబవరం సర్పంచి అద్దంకి రమణయ్య, విభైలు మాజీ సర్పంచులు ఎన్‌సి మాలకొండయ్య, నరసింహులు, బత్తుల శ్రీనివాసులు, అంబవరం మాజీ సర్పంచి జి.వెంకటరామరాజు, ఎంఇఒ ప్రసాద్‌రావు, ఎపిఒ రాంబాబు, ఎపిఎం చిన్నయ్య, ఎఒ మునిపార్థసారధి, విద్యుత్ ఎఇ రామకోటి, హౌసింగ్ ఎఇ రామనాధం, పశు వైద్యాధికారి ఎస్‌కె.మునీర్, పులిమి రమణయ్య, ఎస్‌కె.అబ్దుల్లా, ఈశ్వరయ్య, జి.రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు

పామూరు : అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్య ఆరోగ్య శాఖ మూడు జిల్లాల రీజనల్ డైరక్టర్ షాలినామేరీ అన్నారు. శనివారం ఇనిమెర్లలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీనారాయణరెడ్డి, డిఎంహెచ్ఒ రాజ్యలక్ష్మీ, ఎడిఎ చల్లా సుబ్బరాయుడు, తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, కదిరి పార్ధసారధి, రాజారావు, ఎంపిపి ఆవుల నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి పువ్వాడి రాంబాబు,


రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావు


జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్


గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న రీజనల్ డైరక్టర్


ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంఇఒ

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-పామూరు

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎంఇఒ ఎం.నరసింహారావు అన్నారు. శనివారం ఎల్ఎన్‌పురం హైస్కూల్‌లో పేద విద్యార్థులకు తాళ్లూరి రమణ ఆర్థిక సహాయంతో ప్లేట్లు పంపిణీ చేశారు. తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రమణయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు

త్యాగరాజు ఆరాధన మహోత్సవం

ప్రజాశక్తి-పామూరు

కళలకు ఆరాధ దైవం త్యాగరాజు అని నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాం తెలిపారు. శనివారం త్యాగరాజు 161వ ఆరాధ మహోత్సవం సందర్భంగా పట్టణంలో నాయిబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మేళ తాళాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మల్లికార్జున, వెంకట స్వామి, నారాయణ, వెంకటేశ్వర్లు, కొండలరావు, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-పామూరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎస్ఐ ఊసా సాంబశివయ్య అన్నారు. శనివారం నుచ్చుపొద గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ఎస్ఐ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు నరికిన వారికి శిక్షంచాలన్నారు.

మొక్కలు ప్రతి ఇంటిలో నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామస్తులు ఎస్ఐని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గురుబ్రహ్మం, హెచ్ఎం రమాదేవి, రామిరెడ్డి, కృష్ణారావు, రహంతుల్లా, కె.హనీఫ్ పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎస్ఐ

అంధులకు కొత్త జీవితాన్నిచ్చిన మహనీయుడు బ్రెయిలీ

ప్రజాశక్తి-కనిగిరి

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలి అని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ డైరక్టర్ బిజేవి ప్రవీణ్‌కుమార్ తెలియజేశారు. ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం లూయిస్ బ్రైలీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బ్రైలీ చిత్రపటానికి పూలమాలలువేసి చిన్నారులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఆక్స్‌ఫర్డ్ స్కూల్ డైరక్టర్ బిజేవి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు స్థానిక రీచ్ అంధుల పాఠశాలకు వెళ్ళి అక్కడి చిన్నారులకు పండ్లు, బోజనం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ షియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అంధునికి బ్యాటరీని అందజేస్తున్న డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, గుడ్‌హెల్ప్‌సంస్థ ప్రతినిధులు

అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

నియోజకవర్గ అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం లూయిస్ బ్రైలీ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ సంస్థ ప్రతినిధులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ సహకారంతో సింగయ్య అనే అంధుడికి బ్యాటరీని అందజేశారు. దివ్యాంగులకు ఆర్‌టిసి ద్వారా రాయితీ బస్‌పాస్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ సంస్థ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు, సంస్థ ప్రతినిధులు డి.సుధీర్‌బాబు, ఎస్‌కె ఖాదర్ రహంతుల్లా, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కదిరి భవాని, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

ఫెన్సింగ్ తొలగించిన గ్రామస్తులు

ప్రజాశక్తి-లింగసముద్రం

లింగసముద్రం పంచాయతీలోని వాకమల్లవారిపాలెం వద్ద ఉన్న ఆనకట్ట సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకుని పెన్సింగ్ వేయడంతో వాకమల్లవారిపాలెం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి పెన్సింగ్‌ను తొలగించారు. శనివారం ఉదయం ఆక్రమణ దారుడికి విఆర్ఓ.గరీబా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికి ఆక్రమణ దారుడు యథావిధిగా తన స్థలంతో ప్రభుత్వ స్థలాన్ని కూడా పెన్సింగ్ వేశాడు. దాంతో వాకమళ్ళవారిపాలెం గ్రామస్తులు కొందరు చెరువు ఆనకట్ట వద్ద ప్రభుత్వ స్థలం ఆక్రమించడం ఏమిటని ప్రశ్నించి పెన్సింగ్‌ను తొలగించారు. పత్రాలు ఏమైన ఉంటే చూపించాలని మరోసారి ఇలాంటి ప్రయత్నాలు చేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆక్రమణ దారుడికి చెప్పారు. సర్వేయర్ శ్రీలక్ష్మి ప్రభుత్వ స్థలం వదిలివేసి రికార్డులో ఉన్నవరకు మాత్రమే బాగు చేసుకోవాలని తెలియజేశారు.


ప్రభుత్వ స్థలంలో పాతిన పెన్సింగ్‌ను తొలగిస్తున్న గ్రామస్తులు

కూలి పోరాటంలో ఏలియా పాత్ర మహోన్నతం

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముప్పరాజు కోటయ్య


నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు


మల్లెల ఏలియ్య(ఫైల్)

ప్రజాశక్తి-కొండపి

కూలీ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి మల్లెల ఏలియ్యా అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముప్పరాజు కోటయ్య తెలిపారు. శుక్రవారం మల్లెల ఏలియ్యా అనారోగ్యంతో మృతి చెందడంతో మండలంలోని పెరిదేపి గ్రామంలో శనివారం ఆయనకు నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఏలియా 1948 నుంచి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించారన్నారు. పెరిదేపి గ్రామంలో కమ్యూనిస్టు నాయకులు మద్దినేని వెంకటసుబ్బయ్య, మల్లెల కొండయ్య, బెజవాడ వెంకటసుబ్బయ్య, మద్దిరాల వెంకటసుబ్బయ్య నాయకులతో కలిసి పిచ్చుమానిక విధానం నశించాలనే నినాదంతో పోరాటాలు చేశారన్నారు. 1953–74 వరకు కొనసాగిన కూలీ పోరాటంలో కీలకమైన ప్రాత పోషించారన్నారు. మాదిగపల్లె ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం జరిగిన పోరాటంలో ఏలియ్యా కీలక పాత్ర పోషించారన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ మాదిగ పల్లెలో ఎంతో క్రమశిక్షణతో, ప్రాణాళిక బద్ధంగా పనిచేసిన వారిలో మల్లెల ఏలియ్యా ఒకరని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులందరికి ప్రగాడసానుభూతి తెలిపారు. భార్య ఈశ్వరమ్మ మరణించినప్పటకీ వారి కుమారులు పార్టీలో వివిధ ప్రజాసంఘాలలో పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ ఏలియ్యా కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా సిపిఎంకే అంకితమయ్యే విధంగా తీర్చిదిద్దిన వ్యక్తని కొనియాడారు. అనేక ఉద్యమ పోరాటాల్లో పాల్గొన్నారని, కీర్తి శేషులు ముప్పరాజు శేషయ్య అడుగు జాడలలో పనిచేశారని పేర్కొన్నారు. ఏలియ్యా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో కొండపి మండల కార్యదర్శి కె.జి మస్తాన్, ప్రజాశక్తి మేనేజర్ మల్లెల రమేష్, పెరిదేపి మాజీ సర్పంచి గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, సిపిఎం టంగుటూరు ఏరియా కార్యదర్శి టి.రాము, కెవిపియస్ నాయకులు మోజస్, కొండపి మండల నాయకులు మల్లెల పెద్ద పేతురు, ముప్పరాజు చిన్నబ్రహ్మయ్య, బెజవాడ వెంకటసుబ్బయ్య, ముప్పరాజు చెంచయ్య, రాయపాటి చౌదరి, చెన్నారెడ్డి బాలకోటయ్య, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, అంగలకుర్తి బ్రహ్మయ్య, ముప్పరాజు చినబ్రహ్మయ్య, సిఐటియు నాయకులు జి.వందనం, రూబెను, మల్లెల చిన్నారావు, పాస్టర్ టివిరాము, ప్రజానాట్యమండలి అంగలకుర్తి సూరిబాబు, కోటేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు, పెరిదేపి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నాగభూషణ శర్మ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 17,18,19,20 వార్డులలో శనివారం జన్మభూమి– మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి కె.బ్రహ్మయ్య, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అన్ని వార్డుల్లో లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పెన్షన్‌లు అందజేశారు. రేషన్‌కార్డులు, హౌసింగ్, పెన్షన్‌లు మరుగుదొడ్ల కోసం 101 అర్జీలు ఇచ్చారు. ఓగూరులో జరిగిన కార్యక్రమంలో గ్రామాల్లో మౌలిక వసతులు అనే అంశంపై జెడ్పిటిసి కంచర్ల శ్రీకాంత్ చౌదరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగభూషణం, ఎంపిటిసి సీతా, సర్పంచి బుర్రా కాంతమ్మ, గ్రామ నాయకులు చల్లా నాగేశ్వరరావు, తిరుపతిస్వామి, చల్లా కోటయ్య, అల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలల సెక్రటరీ, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి నాగభూషణ శర్మ తెలిపారు. మండలంలోని శాఖవరం, కొండసముద్రం గ్రామాల్లో ఎండిఓ విజయశేఖర్, తహశీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. చుండి, చెర్లోపాలెం రక్షిత మంచినీటి పథకం నిర్వహణ సక్రమంగా లేదని స్థానికులు వాపోయారు. కాంట్రాక్టర్ నెలల తరబడి తమ జీతాలు చెల్లించడం లేదని లైన్ నిర్వాహకుడు కొండయ్య అధికారుల దృష్టికి తీసుకువచ్చాడు. ఈ కార్యక్రమంలో సర్పంచి వడ్లమూడి అనసూర్య, సాగునీటి సంఘం అధ్యక్షులు ఉన్నం పాండురంగారావు, వడ్లమూడి రామకృష్ణ, బసవయ్య, ఎంపిపి బండారు మాధవి, జన్మభూమి కమిటీ సభ్యులు ఘట్టమనేని సుబ్బారావు, మండల ప్రత్యేకాధికారి నాగమళ్ళేశ్వరరావు, వైస్ ఎంపిపి వడ్లమూడి వెంకటేశ్వర్లు, పలు శాఖల అధాకారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-లింగసముద్రం

మండలంలోని గంగపాలెం, మాలకొండరాయునిపాలెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. మాలకొండ రాయునిపాలెం గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ట్రాన్స్‌ఫార్మర్ నిర్మించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. మాలకొండ్రాయునిపాలెం గ్రామం నుండి కూనిపాలెం వరకు తారురోడ్డు నిర్మించడం లేదని మల్లెబోయిన శివయ్య అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రమేష్, ఎంపిడిఓ వై.మహాలక్ష్మి, డిప్యూడి తహశీల్దార్ వంకటేశ్వరరావు, సర్పంచులు మేకనబోయిన సుజాత, దేపూరి రమణమ్మ, పెంట్రాల ఎంపిటిసి సభ్యులు అత్తంటి రంగయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటేరు రామకృష్ణ, అత్తంటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

కొండపి : మండలంలోని పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల్లో జన్మభూమి – మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దేపూరి రత్తమ్మ రేషన్ కార్డులు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. పెరిదేపిలో వివిధ సమస్యలపై 63 అర్జీలు, ముప్పరాజుపాలెంలో 13 అర్జీలు అందాయి. డిఎల్‌పిఒ ఉదయ బాస్కర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డపాటి యలమందనాయుడు, రాష్ట్ర బిసి సెల్ నాయకుడు బత్తుల నారాయణస్వామి, ఎంపిడిఒ ఎ.ప్రభాకర్, తహశీల్దార్ శ్రీశిల్ప, సిడిపిఒ కె.కృష్ణకుమారి, పెరిదేపి గ్రామ సర్పంచి చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు రావిపాటి వెంకటరావు, ఏజెండ్ల రవీంద్రబాబు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు ఇవ్వడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉలవపాడు

గిరిజన కాలనీలో రేషన్‌దుకాణ దారులు తమకు సరుకులు సక్రమంగా ఇవ్వడం లేదని వీరేపల్లి గ్రామానికి చెందిన యానాదులు తహశీల్దార్ ఐ.పద్మావతి ఫిర్యాదు చేశారు. శనివారం చాగొల్లు, వీరేపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి– మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ రెండు గ్రామాల్లో ప్రధానంగా విద్యుత్ శాఖ అధికారులు సక్రమంగా సకాలంలో విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడం లేదని, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని సభ దృష్టికి తీసుకువెళ్ళారు. మండల ప్రత్యేకాధికారి రఫీమహ్మద్, ఎంపిడిఓ ప్రభాకరబాబు, ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి కిషోర్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రాజశేఖర్, వీరేపల్లి, చాగొళ్ళు సర్పంచులు పొట్టేళ్ళ మాధవి, మందాడి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు లేక అల్లాడి పోతున్నాము

ప్రజాశక్తి-శింగరాయకొండ


తాగునీటి కోసం అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తుడు

సోమరాజుపల్లి గ్రామ పంచాయతీలో తాగడానికి నీరు లేక అల్లాడిపోతున్నామని, గ్రామంలో బోర్ వేసి నీరు ఇవ్వాలని జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో కమిటీ సభ్యులను, అధికారులను గ్రామస్తులు నిలదీశారు. దీనిపై స్పందించిన జన్మభూమి కమిటీ సభ్యులు మూడు రోజుల్లో బోర్లు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పొనుగోటి ఎస్తేరమ్మ, ఎండిఒ ఎస్‌కె.జమీవుల్లా, సర్పంచి పొనుగోటి చెంచమ్మ, ప్రత్యేకాధికారి పి.జెన్నెమ్మ, తహశీల్దార్ ఎస్‌విఎస్.కామేశ్వరరావు, ఎంఇఒ బి.శివన్నారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు వేల్పుల శింగయ్య, పొనుగోటి కొండయ్య, శీలం సుబ్రహ్మణ్యం, నర్రా రాంబాబు, మాజీ ఎంపిపి యన్నాబత్తిన మురళీ, ఎంపిటిసిలు రాపూరి ప్రభావతి, సుదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిఎన్‌సిఎ కళాశాల విద్యార్థులు కబడ్డీ పోటీలు, నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఎస్‌డి.సుభాని ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఎండిఓ బహుమతులను అందజేశారు. డ్వాక్రా మహిళలు ముగ్గులు వేశారు.

అధికారులపై ధ్వజమెత్తిన గ్రామస్తులు

ప్రజాశక్తి-గుడ్లూరు


అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

ఆరు నెలల క్రితం పూర్తిగా నిర్మించుకున్న 30 మరుగు దొడ్లకు బిల్లులు మంజూరు చేయలేదని మండలంలోని చినలాటరపి అధ్యక్షులు జన్మ భూమి అధికారులపై ధ్వజ మెత్తారు. అర్హులైన వారికి ఫింఛన్‌లు, నిరుపేద కుటుంబాల వారికి రేషన్‌కా ర్డులు ఇవ్వకుండా ఆపివేశారని అధికారులను నిలదీశారు. రాజకీయ పలుకుబడి ఉన్న వారికి మాత్రం 9 పాత మరుగుదొడ్లకు బిల్లులు మంజూరు చేయించారని గ్రామానికి చెందిన విగ్నేష్ అనే యువకుడు అధికారులను సూటిగా ప్రశ్నించాడు. ఎంపిడిఓ శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ నాగరాజు అధ్యక్షతన చినలాటరపి, నాయుడుపాలెంలో జన్మభూమి– మాఊరు సభలు శనివారం జరిగాయి. రేషన్‌కార్డులు, వృధాప్య ఫించన్‌లు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్‌లైన్ చేయాలని చినలాటరపిలో 33, నాయుడుపాలెంలో 21అర్జీలు వచ్చాయి. పశు వైద్య డాక్టర్ శ్రీకాంత్ వైద్యఆరోగ్య కేంద్రం డాక్టర్ సందీప్ ఇఓఆర్‌డి ఎన్.వెంకటేశ్వర్లు, ఎంపిపి ఇల్ల శ్రీనివాసులు, తహశీల్దార్ ఇంధిరాదేవి, గ్రామ సర్పంచులు మొగిలి కోటయ్య, కలపల రామలక్ష్మి పాల్గొన్నారు.

చేవూరు విఆర్‌ఎ కోటయ్య మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని చేవూరు గ్రామ సేవకుడు ఎల్.కోటయ్య (60) అనారోగ్యం కారణంగా శనివారం మృతి చెందినట్లు తహశీల్దార్ ఇంధిరా దేవి తెలిపారు. దహన సంస్కారాల కోసం విఆర్‌ఓలు రూ.10వేలు, విఆర్‌ఎలు రూ.1000 మొత్తం రూ.11వేల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల విఆర్‌ఓలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కిషోర్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, విఆర్‌ఎలు డిసి.నరసయ్య, చెన్నకేశవులు, హరిబాబు పాల్గొన్నారు.


కళాశాలను పరిశీలిస్తున్న అధికారులు

మలినేని కళాశాలలో తనిఖీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మలినేని లక్ష్మయ్య పాలిటెక్నిక్ కళాశాలను శనివారం శ్రీ వెంకటేశ్వరా వెటర్నరీ యూనివర్శిటీ ఉపకులపతి డాక్టర్ హరిబాబు, డీన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల భవనం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, పాడి పరిశ్రమ, కోళ్ళఫారం నిర్వహణ మొదలగు వసతులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. వెటర్నరీ యూనివర్శిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాలలు చాలా బాగున్నాయని ఆయన అన్నారు. అనంతరం పాడిపరిశ్రమ కేంద్రాలు అన్ని చోట్ల ఏర్పాట్లు చేయాలని వారు అభిప్రాయపడ్డారు. వీరి వెంట మలినేని విద్యా సంస్థల చైర్మన్ మలినేని లక్ష్మయ్య, డైరెక్టర్ ఆర్.పూర్ణచంద్రరావు, ప్రిన్సిపాల్ నారయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పెదకనుమళ్ళ గ్రామానికి చెందిన కట్టా దుర్గమ్మ (55) శనివారం మృతి చెందడంతో ఆమె భర్త కట్టా కోటయ్యకు చంద్రన్న బీమా నగదును సర్పంచి కట్టా దుర్గారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు మోటుపల్లి వెంకటేశ్వర్లు, రాయిబాలకృష్ణ, బీమా మిత్ర శైలజ, తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథాకు నూతన పద్ధతి ఆవిష్కరణ

టంగుటూరు : స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న ఇసిఇ విభాగ విద్యార్థులు శనివారం నీటి వృథా నివారణకు కొత్తపద్ధతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ ఎం.నగేష్ మాట్లాడుతూ గతంలో ఎలక్ట్రోడ్ అనే పరికరం వాడి నీటి మట్టాని తెలుసుకొనేవారన్నారు. కానీ ఎలక్ట్రోడు నీటీలోనే క్లోరిన్, ఫ్లోరిన్, ఇతర లవణాల వలన పాడైపోయి ఎక్కువకాలం పనిచేయదన్నారు. నూతన పద్ధతి ద్వారా నీటి ట్యాంకుల్లోనీటి మట్టం వివరాలు కాంతి పరివర్తన పద్ధతి ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. నీటి సరఫరాను అటో మెటిక్‌గా నిలిపివేయవచ్చన్నారు. కళాశాల కరస్పాండెంట్ మద్ది శెట్టి శ్రీదర్, ఇసిఇ విభాగ అధిపతి కె.సందీప్ నూతన పద్ధతిని ఆవిష్కరించిన విద్యార్థులను అభినందనించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కందుకూరు : కందుకూరు పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ మధుబాబు తెలిపారు. విద్యుత్ వైర్లు మార్చాల్సి ఉన్నందున పట్టణంలోని కోటకట్ట ప్రాంతం, వెంకటనారాయణబజార్, పాతబ్యాంక్ బజారు, సంతోష్‌నగర్. వాణీనగర్, రెవెన్యూ కాలనీ, ప్రకాశం కాలనీల్లో ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించని జన్మభూములు ఎందుకు ?

ప్రజాశక్తి-రాచర్ల

సమస్యలు పరిష్కరించని జన్మభూములు ఎందుకని చిన్నగానిపల్లె 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. మండలంలోని చిన్నగానిపల్లె, చోళ్ళవీడు గ్రామాల్లో ఆయా సర్పంచులు ముత్యాల మధుసూదనరావు, పెద్దిరాజుల అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చోళ్ళవీడులో ఈ పడగళ్ళ పిచ్చయ్యకు 2006 రేషన్‌కార్డు మంజూరు అయితే వివిధ సాకులతో నేటికీ రేషన్ ఇవ్వడం లేదన్నారు. ఎన్ని సార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కరించలేదన్నారు. ఆకుల శ్రీనివాసులు నాలుగు జన్మభూముల నుంచి ఇంటి మంజూరు కోసం పలుమార్లు అర్జీలు ఇచ్చినా మంజూరు కాలేదన్నారు. ఇలా గ్రామస్తులు పలువురు వారి సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. చిన్నగానిపల్లెలో పొలం ఆన్‌లైన్ కొరకు ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని, పార్లపల్లి జయసింహా రేషన్‌కార్డు కొరకు 2015 నుండి జరిగే జన్మభూములకు ప్రతిసారి అర్జీ ఇచ్చినా నేటికీ మంజూరు కాలేదని అన్నారు. ఎ.రంగస్వామినాయక్ రేషన్‌కార్డు కొరకు అర్జీ ధరఖాస్తు చేసుకున్నా నేటికీ అందలేదన్నారు. రామన్నకత్తువ కింద సుమారు 70 మంది రైతులకు చెందిన 150 ఎకరాల భూమి ముంపుకు గురైందన్నారు. అయితే పొలం నష్టపరిహారం చెల్లించాలని రెండు సంవత్సరాల నుంచి అధికారులకు మొరపెట్టుకుంటున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. కొద్ది సేపు సభ వద్దని గ్రామస్తులు, రైతులు అధికారులను అడ్డుకున్నారు. పోలీసులు రంగప్రవేశంతో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపిడిఒ సయ్యద్ మస్తాన్‌వలి, తహశీల్దార్ ఎలిజబెత్‌రాణి, హౌసింగ్ ఎఇ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ భవాని, విద్యుత్ ఎఇ శివలింగమయ్య, వ్యవసాయ అధికారి మహబూబ్‌భాషా, ఎంపిటిసి బత్తిని వెంకటేశ్వరరావు, ఎపిఒ మహాలక్ష్మీ, పశువైద్యాధికారి రంగస్వామి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : మండలంలోని చట్లమిట్ల, ఏనుగులదిన్నెపాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఏనుగులదిన్నెపాడు గ్రామస్తులు తమ భూమి సమస్యను పరిష్కరించాలని సభను అడ్డుకున్నారు. పోలీసుల రంగప్రవేశంతో నామమాత్రం సభ జరుపుకొని ముగించాల్సి వచ్చింది. కార్యక్రమంలో సర్పంచులు చిలకా తిరుమలమ్మ, కోలగట్ల వెంకటనారాయణరెడ్డి, ఎంపిపి ఏరువ భాగ్యలక్ష్మీ, తహశీల్దార్ రమణారావు, విఆర్ఓ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పిక్కిలి చెన్నయ్య, సర్వేయర్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : మండలంలోని కంకణాలపల్లి, సోమేపల్లి గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభ జరిగింది. కార్యక్రమంలో శాసన సభ్యులు పాలపర్తి డేవిడ్‌రాజు మాట్లాడుతూ. కెజి రోడ్డు నుంచి సోమేపల్లికి మార్చి నెలలో పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ



అధికారులను నిలదీస్తున్న ప్రజలు

గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు రూ.100కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో పనులు జరగడం లేదని ఈ సందర్భంగా ప్రజలు ఆరోపించారు. ఎంఇఒ మల్లికార్జున్‌నాయక్ మాట్లాడుతూ పాఠశాల క్రీడా మైదానంలో వేసిన ఎరువుల దిబ్బలు తొలగించాలని కోరారు. స్పందించిన శాసన సభ్యులు స్థలాన్ని పరిశీలించి ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శిని వెంటనే స్థలం ఖాళీ చేయించి పాఠశాలకు అప్పగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చిన్నబాబు, ఎంపిపి నీలం చెన్నమ్మ, ఉపాధ్యక్షులు కె.మాధవి, సర్పంచి నార్లపాటి దేవమ్మ, ఎంపిడిఒ కె.మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాల వేదికగా జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిలుస్తున్నాయని పి.ఎస్.వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పాకాల కొండయ్య అన్నారు. అర్హులైన వారికి పథకాలు అందకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని కొండేపల్లి, నికరంపల్లి, రామచంద్రాపురం గ్రామాలలో జన్మభూమి గ్రామసభలు శనివారం నిర్వహించారు. ఆయా గ్రామ సభలకు కోలగట్ల రామలక్ష్మమ్మ, జంకె కృష్ణారెడ్డి, లక్ష్మయ్యల అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు పి.ఉమారాణి, ఎంపిడిఒ బి.వి.ఎన్.సాయికుమార్, రూరల్ సిడిపిఒ షేక్ రమీజాభాను తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట : మండలంలోని పందిళ్ళపల్లి, చెట్టిచెర్ల పంచాయతీలలో శనివారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని పలువురు లబ్దిదారులకు రేషన్‌కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాతి కానుకలను పంపిణీ చేశారు. పందిళ్ళపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఇంచార్జ్ తహాశీల్దారు కె.నాగేశ్వరరావు, సర్పంచ్ కర్నాటి మోహన్ రెడ్డి, యం.పి.టి.సి సభ్యుడు చిలకల కేశవరెడ్డి, ఈఓఆర్‌డి అన్నెమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. చెట్టిచెర్ల



త్రిపురాంతకం సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డేవిడ్‌రాజు

గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో సర్పంచ్ తీగిరెడ్డి భూపాల్‌రెడ్డి, వైస్ యం.పి.పి మాచర్ల గాలిరెడ్డి, యం.పి.డి.ఓ దస్తగిరి, ఆయా శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటిసి అందని ఆహ్వానం

'జన్మభూమి-మాఊరు' గ్రామసభలకు ప్రజా ప్రతినిధులకు ఖచ్చితంగా ఆహ్వానం ఉండాలి. కానీ కొండేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి సభలో ఎంపిటిసి సభ్యురాలు గాయం సీతకు అధికారులు ఆహ్వానం పంపలేదని తెలిసింది. గ్రామంలో ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న సీతకు ఆహ్వానం పంపకపోవడం అంటే ఓ రకంగా అధికారులు అవమానించారనే చెప్పాలి. కనీసం గ్రామ సభ జరుగుతుందనే సమాచారం కూడా ఇవ్వకపోవడంపై సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేసేందుకు ఎంపిటిసి సభ్యురాలు సీత సిద్ధమైనట్లు తెలిసింది.

మార్కాపురం : మండలంలోని పెద్దనాగుల వరంలో శనివారం సాయంత్రం ఆ గ్రామ సర్పంచి పోచంభట్ల లలితాదేవి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభకు విచ్చేసిన ప్రజలు పలు సమస్యలు ప్రస్తావించగా అధికారులు వెటకారంగా మాట్లాడారని సిపిఎం నాయకుడు తురకా ఏడుకొండలు ఆరోపించారు. పంట నష్టపరిహారం గతంలో బాండ్ల రూపంలో ఇచ్చారని, ఆ బాండ్ల తాలూకు బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమకాలేదని సిపిఎం నాయకులు ఏడుకొండలుతో పాటు అడివయ్య, ఓర్సు శ్రీనివాసులు తదితరులు ప్రస్తావించారు. సంబంధిత వ్యవసాయ అధికారి లక్ష్మినారాయణ మాత్రం 30 సంవత్సరాలైనా ఎదురు చూడాల్సిందేనని, ప్రభుత్వం ఇచ్చినప్పుడు తీసుకో... లేకుంటే లేదని చెప్పడంతో అక్కడి ప్రజలు మనస్తాపం చెందారు. పేద గర్భిణీ స్త్రీలు కొందరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందకపోవడంతో ప్రయివేటు వైద్యశాలల్లో చేరడంతో ఒక్కోక్కరు రూ. 25వేల వరకు ఖర్చు చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు 5కె రన్

ప్రజాశక్తి-గిద్దలూరు

ఎస్‌పిడి, డిఇఒల ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి గిద్దలూరులో 5కెరన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గిద్దలూరు ఎంఇఒ జింకా వెంకటేశ్వర్లు తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని అన్ని యాజమాన్య, ఉన్నత పాఠశాలల్లోని 9, 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిఇటిలు, గిద్దలూరు పట్టణంలో మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద హాజరుకావాలన్నారు. శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, ఆర్‌డిఒ పెంచల కిశోర్‌బాబులు జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు.

వెంటక సుబ్బయ్యకు నివాళి

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలో గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందిన న్యాయవాది వాగిచర్ల వెంకటసుబ్బయ్య (71) మృతదేహానికి శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి నివాలులు అర్పించారు. గిద్దలూరు పట్టణంలో గుండె పోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందిన న్యాయవాది వాగిచర్ల వెంకటసుబ్బయ్య (71) మృతదేహానికి వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ సిహెచ్.రంగారెడ్డి, అధికార ప్రతినిధి రెడ్డి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి పల్లె సుధాకర్‌రెడ్డి, గిద్దలూరు మండల కన్వీనర్ చక్కర బాలనాగిరెడ్డి, జిల్లా బిసిసెల్ కార్యదర్శి కమలపాటి వెంకటేశ్వర్లు, సూరే వెంకటరావు, గిద్దలూరు మండల యూత్ లీడర్ పల్లా ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొని ఆయనకు నివాళు అర్పించారు.

బస్సు నుంచి దూకిన వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కంభం

వేగంగా వెళ్తున్న ఆర్‌టిసి బస్సు నుంచి దూకిన కె.ప్రసాద్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం సమీపంలో జరిగింది. ఈ వ్యక్తి మద్యం సేవించినట్లు తెలిసింది. ఈ వ్యక్తి కందులాపురం సెంటర్ వచ్చిందని హుటాహుటిన దూకాడు. క్షతగాత్రున్ని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డ క్షేమం

పజాశక్తి-రాచర్ల



మహిళలకు సీమంతాలు

పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మాతాశిశు మరణాలను తగ్గించవచ్చని తల్లి-శిశువులు ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు శనివారం అన్నారు. మండలంలోని చోళ్ళవీడు గ్రామంలోని అంగన్‌వాడీ కంద్రంలో సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంపూర్ణ పౌష్టికాహారాల స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సయ్యద్ మస్తాన్‌వలి, సర్పంచి మధుసూదన్‌రావు, తహశీల్దార్ ఎలిజబెత్‌రాణి, ఎపిఒ మహాలక్ష్మీ, ఆకవీడు వైద్య సిబ్బంది మల్లికార్జున్‌రెడ్డి, రంగనాయకులు, ఎలెం గోవిందయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్ గాలెమ్మ, ఎంపిటిసి వెంకటేశ్వరరావు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఎన్‌ఎం ఆధ్వర్యంలో కళాజాతా

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గౌతవరం గ్రామంలో ప్రజానాట్యమండలి కళాజాత బృందంతో జాతీయ వ్యవసాయ అభివృద్ధి, బ్యాంకు వారి సౌజన్యంతో అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు అందించే సౌకర్యాలు, రుణ సౌకర్యాలు, ప్రధానమంత్రి సామాజిక భద్రతల గురించి బ్యాంకు మేనేజర్ వివిఎన్.శర్మ ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బ్యాంకు ప్రవేశపెడుతున్న అధికార వడ్డీ రేట్లను తగ్గించడం, గృహ నిర్మాణాలకు ఎలాంటి ఫీజులు లేకుండా ఫిబ్రవరి నెల వరకు అందిస్తుందన్నారు. వ్యవసాయ రుణాలు, విద్యారుణాలు, ప్యాపార రుణాలు, బ్యాంకు అందిస్తుందన్నారు. ప్రజలు బ్యాంకు అభివృద్ధికి, వ్యక్తి గత అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వేణుబాబు, రాజు, బ్యాంకు సిబ్బంది శివరామిరెడ్డి, పోతేశ్వరరెడ్డి, లక్ష్మీదేవి, స్వాతి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - బేస్తవారిపేట : మండలంలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలను తహశీల్దారు కె.నాగేశ్వరరావు, యం.పి.టి.సి సభ్యుడు చిలకల కేశవరెడ్డిలు ప్రారంభించారు. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం బోగి మంటలు, బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి అన్నెమ్మ, పట్టుపరిశ్రమ శాఖ అధికారి బాల సుబ్రహ్మణ్యం, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, సర్వేయర్ రామస్వామి నాయక్, పంచాయతి కార్యదర్శి శంకర్‌రెడ్డి వివిద శాఖల అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్ రాకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా...! : ఐవి రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

వైసిపిలో తనకు టిక్కెట్టు రాకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని గిద్దలూరు వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఐవి.రెడ్డి పేర్కొన్నారు. తనపై అసత్య ప్రచారం జరుగుతుందన్నారు. కార్యకర్తలను అయోమయంలో పడేసేందుకు కొంత మంది ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా నేతలు బాలినేని శ్రీనివాసరెడ్డి, వైపి సుబ్బారెడ్డిల ప్రోత్సాహంతో తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. పార్టీలోకి వచ్చే సమయంలో టిక్కెట్‌పై తనకు స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు ప్రత్యేకంగా సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. నాటి నుంచే పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనపై తప్పుడు ప్రచారం జరుగుతున్న విషయాన్ని పార్టీ పరిశీలకులు గజ్జల రామకృష్ణారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి కూడా తీసుకుపోయినట్లు తెలిపారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో జగన్మోమన్‌రెడ్డి పిలుపు మేరకు రాజకీయాల్లోనికి వచ్చాని పార్టీ టిక్కెట్ రాకుండా రాజకీయాలకు దూరంగా ఉంటానని పునరుద్ఘాటించారు.

పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం

మండలంలోని గజ్జలకొండలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అయినాబత్తుల శంకర్ ప్రసాద్ రూ. 10వేలు విలువ కలిగిన నాలుగు ల్యాబ్ ర్యాక్‌లు, రెండు టేబుళ్లను శనివారం బహుకరించారు. ఈ మేరకు ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.మల్లునాయక్, సర్పంచి బత్తుల నాగయ్య, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు నారు వెంకటేశ్వరరెడ్డి తదితరులు అభినందించారు.

సిఎం దృష్టికి వైద్యశాల సమస్య

మార్కాపురం : ప్రభుత్వ ఏరియా వైద్యశాలను జిల్లా వైద్యశాలగా మార్చాలని, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సిఎం నారా చంద్రబాబునాయుడును కోరారు. శుక్రవారం సిఎంను కలిసిన ఆయన స్థానిక సమస్యలను వివరించారు. మార్కాపురం నుంచి మెరుగైన వైద్యం కోసం వెళ్లాలంటే 100 కిలో మీటర్ల నుంచి 300 కిలో మీటర్లు ప్రయాణం చేయాల్సివుందన్నారు. ఎరియా వైద్యశాలను జిల్లా వైద్యశాలగా మార్చాలని కోరారు.

నీటి కష్టాల తొలగింపునకు కృషి : కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ప్రజలకు తాగునీటి కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయని మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. వేసవిలోనూ సాగర్ నీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో జరిగిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఆయా వార్డు కౌన్సిలర్లు కొప్పుల సంధ్యారాణి, బూదాల విజయకుమారి, బుశ్శెట్టి నాగేశ్వరరావులు అధ్యక్షత వహించారు. తాగునీటి ఎద్దడి నివారణ కోసం రూ. 18 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారన్నారు. ఈ నిధులతో దూపాడు సమీపాన గల సమ్మర్ స్టోరేజి ట్యాంకులోకి వేగంగా సాగర్ నీటిని నింపేందుకు రెండవ పైప్‌లైన్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ ఈ ఏడాదిలోనే పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. భయంకరమైన తాగునీటి సమస్య తలెత్తినా... మార్కాపురం మున్సిపాలిటీలో ఏ ఒక్క మహిళ నీటి కోసం ఇబ్బంది పడకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ఆదుకున్నట్లు తెలిపారు. ట్యాంకర్ల రవాణా కోసం ప్రభుత్వం ద్వారా రూ. 8 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మార్కాపురం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జిల్లా వైద్యశాల కూడా రాబోతుందన్నారు. మార్కాపురం చెరువు కట్ట హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మోడల్‌గా నిర్మించేందుకు కృషి జరుగుతోందని చెప్పారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ప్రత్యేకాధికారి లక్ష్మిసుధ, మున్సిపల్ డిఇ షేక్ సుభానీ, మాజీ కౌన్సిలర్లు కొప్పుల శ్రీనివాసులు, పిన్నిక చక్రపాణి, అర్బన్ సిడిపిఒ జి.లక్ష్మిదేవి, విఆర్ఒ దండా వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి



అంగన్వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జన్మభూమితో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే డాక్టర్ పాలపర్తి డేవిడ్‌రాజు చెప్పారు. ఆరో రోజులో భాగంగా బోయలపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. కాంప్లెక్స్ పరిధిలో ఆటల పోటీలను ఏర్పాటు చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన కోలాటం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఎంపిడివో హనుమంతరావు, ఎంఈవో పి ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఇందిర ప్రసాద్, సిడిపివో వి వెంకటలక్ష్మమ్మ, ఈవోఆర్డి పి కృష్ణమూర్తి, మండల ఏఈ బసివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెంకటాద్రిపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం రత్నకుమారి, ప్రధానోపాధ్యాయుడు సతీష్ కుమార్, సిఆర్‌పి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాసన సభ్యులు డాక్టర్ పాలపర్తి డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మండలంలోని పెద్దబొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాల్లో ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ పాలపర్తి డేవిడ్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు మరియు అధికారులు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పించన్, పక్కా గృహాలు, రేషన్‌కార్డులు వచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పెద్దబొమ్మలాపురం జడ్‌పిటిసి అమిరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందడం లేదని, ప్రజలు గతంలో ఇచ్చిన అర్జీలను ఎందు తొలగించారో కారణం చెప్పాలన్నారు. 70 ఏళ్ల వృద్ధులు కూడా కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ జయచంద్రారెడ్డి, ఎంపిపి వేదాంత ప్రభాకర్, ఎంపిఇఒ బి.శ్రీనివాసులు, ఎంఇఒ మస్తాన్‌నాయక్, డిప్యూటి తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో దళితవాడకు చెందిన 15 కుటుంబాలు వారు పాలపర్తి డేవిడ్ రాజు సమక్షంలో పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు.

పాదయాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 9 తేదిల్లో ధవళేశ్వరం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జీ మెడబలిమి వెంకటేశ్వరరావు తెలిపారు. 10న సామూహిక పోలవరం వద్ద సామూహిక సత్యాగ్రహం నిర్వమిస్తున్నట్లు చెప్పారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఫసల్ బీమాకు 1592 దరఖాస్తులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రబీలో వేసిన పంటలకు ఫసల్ బీమా యోజనలో బీమా చేసేందుకు రైతుల నుంచి 1592 దరఖాస్తులు వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి బాలాజీ గంగాధర్ తెలిపారు. వీటిలో మొక్కజొన్నకు 781 మంది, మిర్చికి 900 మంది నగదు చెల్లించారన్నారు. మిగిలినవి పొద్దు తిరుగుడు, జొన్న, వేరుశనగ మొదలగు పంటలకు వచ్చినట్లు చెప్పారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం నుంచి బీమా కంపెనీ ప్రతినిధులు దరఖాస్తులు తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో విద్యార్థులంతా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి

'మండలాభివృద్ధికి సహకరించాలి '

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మండలాభివృద్ధికి సహకరించాలని ఎంపిపి చేదూరి విజయభాస్కర్ కోరారు. శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలోని 16 పంచాయితీల్లో అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమానుగుడిపాడు ఎంపిటిసి చిట్టేల వెంగళరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తహశిల్దార్ ఎం రత్నకుమారి మాట్లాడుతూ కుటుంబ విభజన రేషన్ కార్డుల అర్జీలు మీసేవా కేంద్రంలో మాత్రమే దాఖలు చేసుకోవాలన్నారు. జన్మభూమి గ్రామసభల్లో పెట్టుకున్న అర్జీలను పక్కన పెట్టినట్లు తెలిపారు. అర్జీదారులు మీసేవా కేంద్రాల్లో తమ తల్లిదండ్రులు, అత్తమామల కార్డుల వివరాలతో పాటు ఆధార్‌కార్డు, పిల్లల ఆధార్ కార్డు, ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలు, కుటుంబ తాజా ఫోటోలతో కొత్త రేషన్ కార్డు పొందవచ్చన్నారు. ఇప్పటి నుంచి రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు. కొత్తగా రేషన్ కార్డు పొందగోరేవారు ఈ నెల 25వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. జడ్పిటిసి మంత్రూ నాయక్, ఎంపిడివో హనుమంతరావు, ఏపివో ఆకుల సాంబశివయ్య, ఎఒ టి బాలాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ట్రాక్టర్ బోల్తా పడి తృటిలో ప్రమాదం తప్పిన ఘటన యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల-మార్కాపురం జాతీయ రహదారిపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట శనివారం జరిగింది. యర్రగొండపాలెం నుంచి బోయలపల్లి వైపు వెళుతున్న నాపరాళ్ల ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో కళాశాలకు పక్కనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం విద్యార్థులతో రద్దీగా ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో విద్యార్థులు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో హుటాహుటినా రాళ్లను తొలగించి ప్రొక్లయినర్ సహాయంతో ట్రాక్టర్‌ను లేపారు.



పాఠశాల ఎదురుగా బోల్తా పడ్డ ట్రాక్టర్

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పెద్దారవీడు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపిపి ఏరువ భాగ్యలక్ష్మీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ బి.శ్రీనివాసులు తెలిపారు. అన్ని శాఖ అధికారులు తగు సచాచారంతో సమావేశానికి హాజరుకావాలన్నారు. హాజరుకాని అధికారులపై శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

కార్మికుల సమ్మె జయప్రదానికి పిలుపు



నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ప్రజాశక్తి-మార్కాపురం

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న సమ్మె చేస్తున్నట్లు ఎ.పి. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం (సిఐటియు అనుబంధం) డిమాండ్ చేసింది. మెనూ రేట్లు పెంచాలని, కనీస వేతనం నెలకు రూ. 5వేలు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు మార్కాపురం ఎంఇఒ కార్యాలయంలో ఆ సంఘం నాయకులతో పాటు సిఐటియు డివిజన్ అధ్యక్షుడు డి.కె.ఎం.రఫి సమ్మె నోటీసు శనివారం అందజేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. పెరిగిన ధరలతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని, నెల జీతం రూ. 5వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పథకం అమలులో కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. పథకాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పగించొద్దని సూచించారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి నెలా 5వ తేదీలోగా వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న తలపెట్టిన సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సంఘం కార్యదర్శి ఎం.లక్ష్మి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చెన్నమ్మ, కోటమ్మ, కాశీరత్నం, జె.వెంకటేశ్వరరెడ్డి, జి.చెన్నమ్మ, కాంతమ్మ, కె.మరియమ్మ, డి.పాపులమ్మ, డి.ముర్తుజాబి, జె.లక్ష్మిబాయి, శ్రీదేవి, డి.కాశింబి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-తర్లుపాడు

జన్మభూమి-మా ఊరు గ్రామసభలు శనివారం మండలంలోని కేతగుడిపి, తుమ్మలచెరువు గ్రామాల్లో సర్పంచి అంగిరేకుల అంకాలు, టి.రామలక్ష్మమ్మల అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరం నుండి పశు పోషకులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పాకాల కొండయ్య, ఎంపిపి పులివేముల ఏసుదాసు, మండల స్పెషల్ ఆఫీసర్ కెఐ.సుదర్శన్‌రాజు, ఎంపిడిఓ పి.శ్రీకృష్ణ, తహశీల్దార్ పివి.భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని రెండవ వార్డులోని శాంతినగర్‌లో మమ్రె ప్రార్ధన మందిరంలో పాస్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 22 మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ 22 మందికి అవసరమైన శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలకు తరలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ ముర్తుజావలి, వేశపోగు రాజు, బేతం దిలీప్, రెడ్డెపోగు డేవిడ్, గరికపాటి అంకయ్య, ఆకుమళ్ల నాగేశ్వరరావు, కో ఆర్డినేటర్ చల్లగాలి ప్రేమసాగర్, విజన్ టెక్నిషియన్ షేక్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న దృశ్యం

తెలుగు పాటకు గుర్తింపు దక్కట్లేదు



- కాలానుగుణంగా మార్పు అనివార్యం
- మారుతున్న ప్రేక్షకుల అభిరుచి
- యువ రచయితలకు ఉజ్వల భవిష్యత్తు
- సినీ గేయరచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ వెల్లడి

ఆయన పాటలు చెవులకు వీనుల విందుగా ఉంటాయి. పామరుడు సైతం పరితపించేలా పదజాలాలు ఆయన కలం నుంచి జాలువారుతాయి. 'నేను సైతం ప్రపంచాగ్నికి ప్రమిదనవుతా' అంటూ రాసిన గీతానికి 2003లో కేంద్రం నుండి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆయనే సుద్దాల అశోక్ తేజ (గుర్రం అశోక్ తేజ). అశోక్ తేజ ఇంటి పేరు గుర్రం కాగా, గ్రామం పేరు సుద్దాల. గ్రామం పేరునే ఇంటిపేరుగా మార్చుకున్నారు. ఇటీవల 'ఫిదా' చిత్రంలో వచ్చిండే మెల్లమెల్లగ వచ్చిండే పాటతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించారు. ప్రకాశం రచయితల సంఘం సాహితీ త్రిధామం కార్యక్రమానికి ప్రత్యేక అథిగా ఆయన శనివారం ఒంగోలు వచ్చారు. పలు విషయాలపై మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లో..

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నల్గొండ జిల్లా జనగామలో జన్మించా. తల్లిదండ్రులు హనుమంతు, జానకమ్మ. కరీంనగర్‌లో ఉపాధ్యాయులుగా పనిచేశా. దర్శక రత్న దాసరి నారాయణరావు సినిమా పరిశ్రమకు పరిచయం చేశారు. ఇప్పటి వరకు తెలుగులో 2000 పైగా పాటలు రాశా. దర్శకులు, నిర్మాతలు ఇచ్చిన సన్నివేశాలకు అనుగుణంగా పాటలు రాశా. 23 ఏళ్ళ సినిమా ప్రస్థానం సంతృప్తిని ఇచ్చింది. ఫిదా చిత్రంలో 'వచ్చిండే మెల్లమెల్లగా వచ్చిండే' పాటను యూ ట్యూబ్‌లో 10 కోట్ల మంది వీక్షించటం సంతోషంగా ఉంది.

కళాకారుల ఖిల్లా.. ప్రకాశం జిల్లా

కళాకారుల కోటగా ప్రకాశం జిల్లా వెలుగొందుతోంది. అనేక మంది దర్శకులు, నటులు, నిర్మాతలు సినీ పరిశ్రమలో ఉన్నారు. మూవీ మొఘల్ డాక్టర్ డి.రామానాయుడు, దివంగత టి.కృష్ణ, మాదాల రవి, వెంకటేష్, సురేష్ బాబు, గోపీచంద్, తొట్టెంపూడి వేణు, రానా, వందేమాతరం శ్రీనివాస్ వంటి ఎంతో మంది కళాకారులు సినీ పరిశ్రమ అభివృద్ధికి పాటుపడుతున్నారు. గతంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నా. ప్రజానాట్యమండలి సభలలో పాల్గొన్నా. నా కుమారుడు జ్వాలా చైతన్య గతంలో ఒంగోలు ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో అనేక పర్యాయాలు ఒంగోలు వచ్చా.

ఆ కాంబినేషన్ సూపర్ హిట్

సినీ పరిశ్రమకు దర్శకరత్న దాసరి నారాయణరావు పరిచయం చేశారు. ఆయన కాంబినేషన్‌లో నేను రాసిన పాటలు ఆణి ముత్యాలుగా నిలిచాయి. 'ఒసేయ్ రాములమ్మ' చిత్రానికి నేను 6 పాటలు రాశా. దర్శకరత్న దాసరి నారాయణరావు, నేను, వందేమాతరం శ్రీనివాస్ కాంబినేషన్‌లో చేసిన పాటలు అన్నీ ప్రేక్షకుల ఆదరణ పొందాయి. గతంలో రాగ ప్రాధాన్య పాటలు వచ్చేవి. నేను రాగ ప్రాధాన్య పాటలు రచించా. ప్రస్తుతం అన్ని రంగాలలో కొత్తదనం వస్తోంది. తరాల మధ్య అభిరుచులు మారుతున్నాయి. అందుకు అనుగుణంగా సంగీత దర్శకులు ప్రాధాన్యత ఇచ్చి పాటలు సమకూరుస్తున్నారు.

రాష్ట్రాలు వేరైనా తెలుగు విడిపోలేదు

రాష్ట్రాల పరంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వేరైనా తెలుగు భాష విడిపోలేదు. భౌగోళికంగా మాత్రమే తెలుగు రాష్ట్రాలు విడిపోయాయి. అధికార మార్పిడి జరిగింది తప్ప తెలుగు నుడికారం, మమకారం మారలేదు. ఇటీవల విజయవాడలో జరిగిన పుస్తక ప్రదర్శనలో తెలంగాణకు చెందిన ఓ రచయితకు అవమానం ఎదురైనట్లు తెలిసింది. ఇది సరైంది కాదు. రచయితలు ఎక్కడైనా రచయితలే.వారికి సముచిత గౌరవం ఇవ్వాల్సిందే.

మారుతున్న ప్రేక్షకుల అభిరుచి

పాత తరం సగటు ప్రేక్షకుడు అభిరుచికి అనుగుణంగా రచయితలు, సంగీత దర్శకులు బాణీలు సమకూర్చేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రేక్షకుల అభిరుచి మారుతోంది. గతంలో సినిమా కళాత్మక వ్యాపారం కాగా, ప్రస్తుతం వ్యాపారత్మక కళగా మారింది. సినిమా బడ్జెట్ కూడా పెరిగిపోయింది. తక్కువ బడ్జెట్‌తో నిర్మించిన చిత్రాలైన ఫిదా, పెళ్ళిచూపులు వంటి చిత్రాలు ఘన విజయాన్ని అందుకున్నాయి.

తెలుగు పాటకు గుర్తింపు దక్కట్లేదు

దక్షిణ భారతదేశంలోని సినిమాలు, పాటలకు గుర్తింపు దక్కటం లేదు. అవార్డుల ఎంపికలో ఉత్తర భారతదేశానికి చెందిన వారు ఎక్కువగా ఉండటంతో మనకు అన్యాయం జరుగుతోంది. తెలుగు సినిమాలు, పాటలకు గౌరవం దక్కకపోవటానికి ప్రశ్నించేవారు లేకపోవటం కారణంగా కనిపిస్తోంది.

యువ రచయితలకు ఉజ్వల భవిష్యత్తు

తెలుగు సినిమా పరిశ్రమలో యువ రచయితలు మంచి మంచి పాటలు అందిస్తున్నారు. శ్రీమణి, అనంత్ శ్రీరామ్ వంటి అద్భుతమైన పాటలు అందిస్తున్నారు. సినిమా నిర్మాతలు సైతం వీరిని ప్రోత్సహిస్తున్నారు. యువ రచయితలకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. రానున్న కాలం వీరిదే. ప్రేక్షకులు కోసం మరిన్ని పాటలురాసేందుకు కృషి చేస్తూనే ఉంటా.

పనిలో నుంచే పాట పుట్టుక : సుద్దాల

పనిలో నుండే పాట పుట్టిందని ప్రముఖ సినీ పాటల రచయిత సుద్దాల అశోక్ తేజ తెలిపారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాతా లక్ష్మీ ప్రసాద్ కళ్యాణ మండపంలో జరుగుతున్న మహాసభలలో ఆయన ప్రసంగిచారు. ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ కార్యక్షేత్రంలో పుట్టిన పాట కాలక్షేపంగా మారిందని ఆవేదన వ్యక్తం చశారు. ఉద్యమాలకు పాట ఊపిరైందని, పాట మనిషి జీవితంలో పెనవేసుకుందన్నారు. జోలపాటతో ప్రారంభమైన పాట జీవిత చరమాంకం వరకు నడిపిస్తుందన్నారు. పద్యం కంటే ముందే జానపద గీతం పుట్టిందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాహిత్యం, కళలు ప్రాణవాయువులని తెలిపారు. మనిషిని, సమాజాన్ని మార్చే శక్తి కళారూపాలకు ఉన్నాయన్నారు. మానవత్తం మృగ్యమైపోతున్న రోజులలో మనిషిని మనీషిగా, తీర్చిదిద్దేది సాహిత్యమన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మనిషిలో విజ్ఞానం పెరగటానికి మాతృభాష దోహదం చేస్తుందన్నారు. ప్రకాశం జిల్లా సంగీత, సాహిత్యాలకు పుట్టినిల్లు అని తెలిపారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ మాట్లాడుతూ 13 జిల్లాల్లోని రచయితలను ఏకతాటిపైకి తెచ్చివారికి చేయూతను ఇవ్వనున్నట్లు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు బి.హనుమారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలే తెలుగు భాషను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. మాతృ భాషను కవులు, రచయితలు, భాషాభిమానులే రక్షించుకుంటున్నారని తెలిపారు. సాహిత్య త్రిధామంం రెండో రోజు కార్యక్రమాన్ని సంఘం జిల్లా కార్యదర్శి పొన్నూరు వేంకట శ్రీనివాసులు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ కోశాధికారి యత్తపు కొండారెడ్డి, సభ్యులు డాక్టర్ బీరం సుందరరావు, గంగిశెట్టి నరసింహారావు, కెఎస్‌వి ప్రసాద్, పాలూరి శివ ప్రసాద్, అన్ను విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎస్పీలతో జిల్లా జడ్జి సమావేశం

27న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

జిల్లాలో మహిళల అక్రమ రవాణా అరికట్టేందుకు ఈ నెల 27వ తేదీన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి.ప్రియదర్శిని తెలిపారు. శనివారం జిల్లా జడ్జి ఛాంబర్‌లో ఈ నెల 27న హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేష్ రంగనాథన్ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా తగిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సుప్రింకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ క్యాంపులు, న్యాయసేవలపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ప్రధానంగా జిల్లాలోని చీరాల, మేదరమెట్ల, ఉలవపాడు, మార్టూరులలో మహిళల అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఆయా క్లస్టర్ గ్రామాలలో బాధితులకు ప్రభుత్వం తరపున పునరావాసం అదేవిధంగా పరిహారం అందించే విషయమై చర్చిస్తున్నామన్నారు. కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ హైకోర్టు చీఫ్ జస్టిస్ చీరాల పర్యటన సందర్భంగా పూర్తి సహకారం అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానగా డిఆర్‌డిఎ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్లు, మహిళాభివృద్ధి, సంక్షేమశాఖ, విద్యాశాఖ, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజావెంకటాద్రి, డిఆర్ఒ ఎన్.ప్రభాకరరెడ్డి, చీరాల డిఎస్‌పి ప్రెమ్‌కజల్, ఐసిడియస్ పిడి సరోజిని, డిటిడబ్ల్యుఓ కె.రజ్యలక్ష్మి, ఉన్నారు.

జూన్-జులై నాటికి వెలుగొండ నీళ్లు

జన్మభూమి సభలో మంత్రి శిద్దా

ప్రజాశక్తి -అర్థవీడు

'ఈ ఏడాది జూన్-జులై నాటికి వెలుగొండ ప్రాజెక్టు నుండి నీళ్లిస్తాం. వెలుగొండ ప్రాజెక్టును త్వరగా నిర్మించేందుకు కాంట్రాక్టర్లను కూడా మార్పుచేస్తున్నట్లు తెలియజేశారు. అప్పుల్లో ఉన్నా పేదరికం లేని సమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి కష్టపడుతున్నారు. రాబోయే రోజుల్లో పని చేసే ముఖ్యమంత్రికి అండదండలిద్దాం' అని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధారాఘవరావు ఉద్ఘాటించారు. మండలంలోని బోగోలు గ్రామ పంచాయతీలో శనివారం జరిగిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బోగోలులో డ్రైనేజీ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని కలెక్టర్ వి వినయ్‌చంద్‌ను ఆదేశించానని చెప్పారు. అంతక ముందు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. కాకర్ల డ్యామ్ ఎగువన ఉన్న వెలగలపాయ, బొల్లుపల్లి ప్రాంతాలకు రెండు లిఫ్ట్‌ల ద్వారా నీరు అందించేందుకు సహకరించాలని మంత్రికి విన్నవించారు. అంతక ముందు జిల్లా కలెక్టర్ వి వినయ్‌చంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి నన్నెబోయిన రవికుమార్, సర్పంచి ఎన్ఎం గీత, ఎంపిటిసి నూతలపాటి మాణిక్యమ్మ, ఆర్డీఓ పెంచల కిషోర్, ప్రత్యేక అధికారి బి రమేష్, జడ్పీటీసీ కె వెంకటలక్ష్మి, ఎంపిడిఓ టి సుకుమార్, తహశీల్దార్ జీఎస్ం ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి శిద్దా రాఘవరావు

శిద్దా ఎదుట దళిత మహిళా సర్పంచి ఆవేదన

ఒక పక్క అర్హులందరికీ ఇళ్లు ఇస్తాం అని మంత్రి చెబుతుండగా 'అయ్యా .. ! మంత్రి గారు నేను పొయ్యాక ఇంటి స్థలం ఇస్తారా!' అంటూ పెద్దల ప్రసంగాలకు వేదికగా నిలిచిన ఆ సభలో బోగోలు దళిత మహిళా సర్పంచి గీత ఆవేదన వ్యక్తం చేశారు. పరస్పరం విరుద్ధమైన ఈ రెండు భావాల దృశ్యం మండలంలోని బోగోలు పంచాయతీలో శనివారం జరిగిన జన్మభూమి-మా వూరు గ్రామ సభ వేదికగా నిలవడం గమనార్హం. 'సర్పంచిగా ఎన్నికయి ఐదేళ్లు కావస్తోంది. ఇప్పటికి అనేక వేదికల ద్వారా అర్జీలు ఇచ్చాను. తహశీల్దార్‌కు విన్నవించాను. అయినా ఇంటి కోసం సెంటు స్థలం ఇవ్వలేదు.' అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.